The 5th Section : This section is named "Yoga Vrttam". It tells us of seemingly crooked methods. When a person feels that his own people or others are blocking his progress or success he should kill them by underhand methods. The 2nd Chapter tells us about the methods to fill up the Treasury. The 3rd Chapter tells us about the wages given to different types of servants. The 4th and The 5th Chapters speak of the attendants of the King. These chapters tells us how the attendents to read the mind of the king and behave accordingly. 6th Chapter tells us that when the king dies the "Mantri" (the chief adviser of the king) should keep it a secret; he should select a suitable prince and make him the king. He should see that all the fuedatory Kings swear by loyalty to the new king and extend of friendhsip with him. When the Mantri cannot find a suitable prince, the soverignity should be bestowed up on the pregnant queen or the princess. Otherwise the princess should be married off to a prince of equal descentand status and subsequently the prince should be made the king". कन्यायां समानजातीयादपत्यमुत्पाद्य वाभिषिञ्चेत् ।

The 6th Section : "Mandalayonyadhi kardnam". The 1st Chapter says that there are 7 "Prakrtis". They are "Swami" (King/ Amatyas (Ministres) Janapada (Village) Durga (Fort) Kosa (Treasury) Danda (Army) and Mitras (Friends). This chapter eunumerates the qualities of the prakrtis. 2nd Chapter "Samavyayamikam". Both Yoga (obtaining the unobtainable thing) and Kshema (Protecting the thing that is obtained) are dependents on Sama and Yyayama. To appoint the right person for the right job is Vyayama. To create an atmosphere where is one enjoys the results is Sama. These are based on "Shadgunyam". Naya and "Apanaya" are under man's control. 'Aya' and 'Anaya' are controlled by unwordly force. The journey of life is steered by Man and this imseel force. "Daivam" gets things done by not being seen. If we get good result by this unseen entity (Daivam) then it is 'Aya'. If the results are

In Public domain. Digitization Muthulakshmi Research Academy

bad then it is "Anaya". The entityseen is 'Manusham'. By that gives profit to yoga and kshewa which is "Naya". The loss is "Apaanya". Since are can not meddle with the unseen entity are should take due precautions with the seen entity.

When the king has conquered all senses and kept them under his control he is "Atmasampanna" he is when he has all the resources Dravyasampanna and he has the lims of Pratrati under his scruting he is "Prakrti Sampanna". When a king combines all these qualities and treads on the rigtheous path he is called "Vijigishu". The kings girdling him on the boundaries are "Ari Prakriti". Beyond them are "Mitra Prakriti". If any one is with in his boundary he is "Ari", beyond Ari is "Mitra". Beyond him is Arimitra; beyond him Mitramithra. Further beond him is Arimitra mitra. When the king starts his expedition to conquer his enemy (vijaya yatra) he has five types of kings facing him. In the same way just behind the king is Parshnigraha behind Parshnigraha Akranda, behind him Parsningrahasara and behind him "Akrandasara". The circle of the "Vijigishu" with the other kings is called Raja Mandala. Like wise "Sahajasatrus" Krtrima Saturas, Sajaha Mitras, Kritrima Mitras etc. are described in detail.

7th Section : "Shadgunyadhikaranam". 1st Chapter tells about Sandhi - Vigraha - Asana - Yana - Samsraya - Dwaidhibhava are combinedly called "Shadgunyam". When two kings join hands on certain conditions it is "Sandhi". Doing harm is "Vigraha". Indifference is "Asanam". Invasion is "Yanam". Surrender is "Samsrayam". To get results both by "Sandhi" "Vigraham" is Dwaidhibhava. There are 7 chapters in the 7th section. Dealings are given about the kings delays and attitude with the oyher Kings in Rajamandala, here and cabant about his use of Shadgunya of needs be the king can resort to scheming in battle says Kautilya.

8th Section is Vyasanadhikarikam. 1st Chapter gives an account of the afflictions of 7 prakrits and their remedies. 2nd

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

Chapter tells us about turbulences the king is subjected to and the tribulations of the kingdom. Revolt is of two types. One is "Abhyantarakopa" (Intrnal mutiny) and "Bahyakopa" (External revolt). Of thse two revoits, Abhyanataakopa is extremely detrimental. There are different administrative methods, in some places like Dwairajyam and vairajyam etc. When there is no king at all and the people themselves are the rulers it is Vairayam. Kautilya feels that Dwairajyam is better than Vaiajyais. 3rd Chapter talks of Men's Vices. Uncontrolled Anger leads an ascerbic tongue, misappropriation of money, assaulte and bettery; lust leads one to hunting and induces one to take to gambling women and drinking.

4th Chapter : "Daiva" (no seen force) causes certain hazards like Fire accidents. Kautilya says between the small employees and big officials, when the small employees are in danger, nothing serious would happen. Because such men are available by the thousand; but it is imperative not to lose big officials. Because one such official will be many thousands, one among ween "Raja Vihaam" (King indulging himself in luxuries) and desi Vithaam (people happily whiling away their time in merry past times), Raja Viharam spells disaster for the country. Desaviharam may incur expenditure but people relax happily and work for more hours with renewed enthusiasm.

The 5th chapter cautions the king to take necessary steps to prevent Sainya-Mitra Vyasanas (they, in course of time, develop hatred towards the king)

The 9th section is "Abhiyasyakarma" when "Jigishu" goes to invade other country he has to take certain precautions. There are 9 chapters in this section. Thinking (Mantra Saprowess) is better than Army (Prabhavam). First chapter tells us the extent of the area kingdom which spreads from Himalays to the sea in the south, and from east to east in 1000 yojanas. Kautilya reiterates that king, holding sway over this land, becomes its sole sovereign and will invariably be the emperor.

In Public domain, Digitization Muthulakshmi Research Academy

The 2nd chapter: tells us about different armies. Mulabalam (The Army kept ready to protect the capital) Bhrutaka Balam (wage earning servants) gearing up the Army for various tings Mitra Balam (The Army of Friends) Sreni-Balam satru Balam (The Army taken from the surrendered enemy) atavi bakum (army from the forest dwellers) These are the different types of armies the king should utilise their services in the war.

3rd chapter: Cautions the king to be always wary of danger and to take protective steps. He should be geared to meat challenges and be prepared with the solutions to the revolt in "Prakritis" suchi mwetheyantrh it "Calamites are small and insignificant in the beginning chanakya this is a common saying. Therefore one should not ignore any petty thing.

The 4th chapter: tells us that one most weigh up the prosand cons of every thing and if the profits seem favourable, he has to plnge in to action. The impediments to "labha" (Deferred payment or receipt in installments) are Kama (Luest) Kopah (Revolt), Sadhvasam(cowardice), karunyam (Compassion) Hris (shyness) Anaryavha vah (untrustworthy) Manah (arrogance) Sanukrosha (too much pity) Paratokapekha (Fear of the other world) Damehtravan (ostentation) Atyasitvam (Greed) Dainyam (misery) Asuya (Envy) Hastagatavamanh (totake a disparaging view of something attained) Dauramitrim (Vicious nature) (unfaithfulness) Bhayam (Fear) Anibarah (unable to despise the enemy) Setoshanvarsnama-hasamyam. (Expressing one's inability to cope with the seasonal changes lke winter, summer and rain) Mangalti thinshatre sthitava (waiting for an auspicious moment). लाभविघ्नाः- कामः, कोपः, साध्वसं, कारुण्यं, हीः, अनार्यभावः, मानः, सानुक्रोशता, परलोकापेक्षा, दाम्भिकत्वं, अत्याशित्वं दैन्यं, असूया, हस्तगतावमानः, दौरात्मिकं, अविश्वास, भयं, अनिकरः, शीतोष्णवर्षाणामाक्षम्यं, मङ्गलतिथिनक्षत्रेष्टित्वमिति।

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

नक्षत्रमतिपृच्छन्तं बालमर्थोऽतिवर्तते ।
अर्थोह्यर्थस्य नक्षत्रं किं करिष्यन्ति तारकाः॥

If one things too much of stars he will lose profit. If one wants to gain profit with the help of star a His ownstar becomes his profit what will the stars do anyway?

नाधनाः प्राप्नुवन्त्यर्थान् नरा यत्नशतैरपि ।
अर्थैरर्थाः प्रबध्यन्ते गजाः प्रतिगजैरिव ॥

Even if people without money try various means to attain profit they cannot gain. An elephant should be bound with the help of another elephant. So also one acquires profit with another proft.

5th Chapter : one should be cautious in the matters of " Sandhi" ___ other wise one has to face many dangers. The 6th and The 7th chapters : They give an account of the hazards one goes thorough by treason and enemy. Their preventive measures are given.

The 10th Section : " Sangramadhikaranm : This tells us about how to prepare a halting place for the Army when the war commences and also about one division of enemy's army, the physicians attending to the needs of army , women to entertain soldiers, and other necessary things, and how to array the four arms of the army, viz. infantry, cavalry, elephants and war-chariots, and about the place where the king has to take his position, and different arrangements.

The 11th Chapter "Sanghavrttam" - Some contrivances are described to create unrest in the republic.

The 12th Section : Abaliyasadhikaranam : - This tells us about the differences of opinion regarding a weak man yielding to a strong man. The Weakman should temperorily make peace with the strong man and should bide time. He should make friends with

In Public domain, Digitization Muthulakshmi Research Academy

the enemies of the strong and when he can seize the opportunity, he should destroy the strong man.

The 4th Chapter : This chapter talks about the conspiring methods. One has to secretely enter into enemy's kingdom and he should create unrest and turmultey weapons, Fire and poisonous chemicals.

The 5th Chapter : One has to kill the enemy king by contrivances either by using wapons or by poison. Another method is to kill when he is in a holy shrive.

The 13th Section : "Durgalambhopayam — Spies under many guisesd, men with matted him claiming to be 400 years old, calling them selves "Yogis" and surrounded by disciples; To make these people enter enemys Fort ' conceal these people in grounds burial shant and trees, make them shout with like demons and demand "We want certain Worship' Worship us; otherwise we will devour the kingdom"and then stopping the supplies to the Forts. These are the devious methods by which one has to conquer enemy's fort.

14th Section : This section is "Aupanishadikam". Kautilya observes that if the king is keen an protecting the four castes he has to exercise his device "Aupanishaditiam" on the witcked people.

चातुर्वर्ण्यरक्षार्थमौपनिषदिकमधर्मिष्ठेषु प्रयुञ्जीत।

Chaturvanarales hanarthaa manpaishdikamadehrshers prayunjeet. The first chapter tell us about the deadfrogs, serpents, rats and other such animals combined with other things should be used to make poison which will cause different diseases and deaths. The methods of using them on others are given. Some Abhicharka prayogs (methods of magical spells used for malevolent puposes) one explained in detail. These methods should be exercised to kill the evemy and protect one's own country men.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

मन्त्रभैषज्यसंयुक्ता योगा मायाकृताश्च ये।
उपहन्यादमित्रांस्तैः स्वजनं चाभिपालयेत्।।

4th Chapter : tells us about some antidotes to these methods.

The 15th Section : The last section is "Tantrayuleki". In this section matters related to "Arthasstra and the method of presenting the subject are are explained. At the very outset Kautilya defines "Arthasastra - मनुष्याणां वृत्तिरर्थः, मनुष्यवती भूमिरित्यर्थः तस्याः पृथिव्याः लाभपालनोपायः शास्त्रमर्थशास्त्रमिति। "The life styles of men is Artham. That is the planet full of men. Arthasastra teaches the method of procuring the land and ruling it". This science teaches Dharma-Artha- Kama (Virtue (orduty) wealth, pleasure) and protects us. It removes unrighteousress hazards and hatred.

धर्ममर्थं च कामं च प्रवर्तयति पाति च ।
अधर्मानर्थविद्वेषानिदं शास्त्रं निहन्ति च ।।

This is written by one "Who with great perservance protected the science, delivered the weapon and rescued the land from th3 hands of Nanda kings". Kautilya concludes the book saying "Differences of opinion are numerous among ancient teachers. Therefore Vishnugupta after a careful examination of their teachings, himself wrote both the rule and its commentary.

येन शास्त्रं च शस्त्रं च नन्दराजगता च भूः।
अमर्षेणोध्दृतान्याशु तेन शास्त्रमिदं कृतम् ।।

दृष्ट्वा विप्रतिपत्तिं बहुधा शास्त्रेषु भाष्यकाराणाम् ।
स्वयमेव विष्णुगुप्तश्चकार सूत्रं च भाष्यं च ।।

Kautilya was a genius par excellence who created this wonderful book viz. "Arthasastra". He exhibited his wizardy in mastering both Riti (Theory) and prayaga (Practice) His efficient

In Public domain. Digitization Muthulakshmi Research Academy

handling gave "Arthasastra" a unique place. The things he said about the Army and war may be different today. But other things he evaluated at length are equally relevant and practical today and will be so for ever. He was the brilliant architect of the great Maurya Kingdom. He single- handedly construed and systematized the administration of the kingdom and facilitated its uninterrupted rule. Needless to say, this book of this greatman, who epitomized action, would shine in name and fame for all times.

Kautilya was the contemporary of Aristotle. Aristotle was the teacher of Alexander the great. Kautilya was the teacher of Chandragupta, the first emperor of the Maurya dynasty. He founded the kingdom and became its first prime minister. It is pleasantly surpriseing to notice certain conspicuous similarities between the ideas of Aristotle and Kautilya.

Aristotle belonged to 335 B.C. and he was a disciple of Plato. He founded a university in Athens and wrote a book by name "Politics which he composed at different times. He established that politics had a direct bearing on personal life. Kautilya stressed the fact that "Science of ruling the kingdom is root for all other sciences. Aristotle believed that politics was not meant to help the king to run the administration somehow or other. Its main aim was to establish good principles and morals. This opinion of Aristotle concurred with Kautilya's belief when Kautilya said the main goal of the king was to strengthen wealth and pleasure on the basis of Virtue. Aristotle felt that the Kingdom should be ruled by the best administrators. He told that it was not enough if the officials concerned had organizational skills but they ought to be endowed with sterling qualities. When rulers were stable, only then was this possible to achieve.

Kautilya also spoke about the deficiencies and weaknesses of surrounding republics. He said that if one wanted the kingdom to

In Public domain. Digitization Muthulakshmi Research Academy

be stable, only one should weild the total authority. Then only the kingdom will be blessed with "Yoga-kshemam". In one context he wrote about the republics and observed "When there is enmity among kingdoms, they will be strong. But there are more chances for the kingdom to become weak. Because in such kingdom no one likes to shoulder the responsibility. Arthasastra was written more for the "rulers " than for the "ruled". Kautilya sincerely believed that the kings prime responsibility was to the rule of kingdom in an orderly manner, where the people lived in comforts and happiness without the fear of the intrusion of "Matsyanyaya".

During 600-325 B.C. many "Republics" existed where 'self-rule' prevailed. These were similar to the city-states of Greece and Italy. This shows that these Republics were remnants of the first struggle for democracy in India.

On the banks of the Indus river, there were republics of some tribes viz.. "Muchikarnikas" "Ambista" and Vasata" etc. In the west tribes of very valieant men like "Kambhojas", "Katos", Sambhats, "Youdhayas", "Sivas", "Maulvas", and "Khudratis. Kautilya cleanly told us that there were republics of Kukura, "Kuras" and "panchalas" and before them "Vrshnis", In Kautilya's time there were republics of "Sateyus", "Koluus", Mallusd" "Bhaggu" and "Moriyus, etc. (This was todays Bengal Bihar border). The rule of these tribes was done by a very great number that constituted a body. There 7707 kings (Tribal people) in vroktea tribe; 500 om the saka tribe; 5000 in Youdheya tribe and there were aged people in the Ambasta tribe The whole rule of the kingdom was in their hands. In introducing resolutions, voting there were very strict rules and regulations and like city-states of Greece. There were many similarities between Greece and these republics in the election of king and judiciary. There were two kings in the republic of Sparta in Greece. Kautilya specifically mentioned "Dwairajyam" in India

In Public domain. Digitization Muthulakshmi Research Academy

also. People had much freedom then, but within a very short time these republics like Greek Kingdoms, became very weak due to many internal differences, and their resultant hatred, the morbid selfishness of the rulers, and envy. As if adding fuel to the fire, Buddhism and Jainism combinedly led to further disputes. People after leaving their homes and their societies started yearning and searching for some unknown world. This was the last ditch attempt to distribute and disintegrate the enmity and strengths of these republics.

Like Aristotle Kautily also praised that these republics were unified and strong. संधा हि संहतत्वादधृष्याः परेषाम् ॥ (XI-I) But the king should exercise his expertise to create rift between two republics to weaker them. Kautilya added that in case the reupblic were strong the king should get support from them by two strategies viz. Sama. Using gentle or pacific means to win over the enmy) and DAva (Giving gift or bribes). Kautilya further added that even as a person would not fulfill his essential responsibilities if he did not have the fear of the sceptra, so also these republic would not remain unified as there was no strict obligatory rule binding them to the kings command. Kautilya felt "Chaturanta Mahipalatvam" - the prime principle (The king's rule extending over a vast area put together) would be feasible only if the ruling authority was one king. He advised that one should welcome, with open hands, the establishment of "Itarayya" (i.e. one king's rule)

If one rearly observes the descriptions of the king and his responsibilities in "Arthasashtra" one can draw a safe conclusion that even the king could not afford to behave in a dictatorial fashion. He too was like a salaried employee who served the people Kautilya fixed salaries for the family members of the king. The prince , king-mother and the Queen would get an annual salary of Rs.48,000/-. In this way, different salaries for different officials were fixed. (5th

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Section) . The king was"Swami" (Lord) only in name. Hi authority was restricted to punishing the criminals. At every step the king had to negotiate the obstacles of listening and following the advice of Amatyas; protecting the welfare of the people and strictly observing righteousness. The distilled essence of Kautilya's Artha sastra is that the king should give top-priority to the welfare of people and should endeavour to safeguard Dharma-Artha and Kama.

Kautilya was born two centuries after the birth of Buddhism and Jainism. But even in his day, the vedic rituals continued to be performed. Artha sastra mentioned vedic rituals, like "Agnisthoman" "Madhampasadama", Aharganam, "Brhaspatisavanam", "Rajastryam" etc . The Abhichatra Prayogas. Brhaspatisavanam", Rajasyam etc.. The "Abhicharatprayogas"mentioned in "Atharveda" were widely known then to ward off the calamities of the kingdom Kautilya advised to pay and appease the Gods like Agni, Yama, Varuna, Aswanidevata, Vaisravana , Aparita, Durga, Aparthata, Siva and Vishnu and should be consecrated in the forts and should be worshipped Kautilya knew verywell that the influence of the buddhist to theory of Non-violence and Buddist monks degenerated the country. Kautilya insisted that the people should always remain householder and forbade them from taking to an ascetic order. He found fault with those who turned ascetics without properly providing for their families and he reprimanded those who took women into ascetic order. He categorically said both should be punished. He ordered ascetics not to live in villages as their presence would tempt the people to asceticism.

It was a common practice to compare Kautilya with Machivalli. – since the time when France invaded Italy in 1494, Florence was a web of troubles. 20 years after that, the city-state became a Republic. Once again France invaded and the total administration of Florence was reduced to pieces.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

Macchiavelli was seriously disturbed. He was not certain to see a better world. He was not even sure that it would become worse. He was convinced that the world would be always like that once the good or bad happened. It was likely to be repeated again and again. He felt man was always a selfish animal. He would always think of the self first and never of society. Man is ungrateful, deceitful fickle-minded, cowerdly and greedy. Man becomes or acts well out of expediency. So an Emperor should rule a man by inducing fear in him but never by awakening love in him. This "Pessimism" is seen all throughout in Machiavelli Singeneris book "The Prince". He was convinced that ends justify means, Man can obtain absolute sovereignity through questionable means.

If we observe carefully there is little comparison between Macahiavelli and Kautilya. Kautilya certainly certain gave due importance to punishment, but he solemnly forbade inequitable and unfair punishment. The king should give equal importance to Dharma-Artha and kama, but the king should, verily, hold tranquility aloft. One can never attain tranquility and peace by frightening people. This is possible by the people's willing support and cooperation to the king. Kautilya sincerely believed by maintaining and safeguarding Varna Asrana Dharmas only (The four fold caste system and the four stages of Man's life) the society would inevitably progress.

The four-fold caste system was deemed the instrument of social progress. The four stages of man encouraged individual enlightenment. Though some believd that the caste came with ones birth (Critics felt that it was so in vedic period) this might be useful even today.

This is the conspicuous difference between Kautilya and Macchiavelli and it was not wise to do the comparison. Macchiavelli became totally disillusioned after Florence was devasted beyond recognition. Likewise, Kautilya was very much annoyed by the

In Public domain. Digitization Muthulakshmi Research Academy

chaotic circumstances which prevailed in the tribes of Republics. Therefore he gave full support to "Ekarajyasthapna" (Establishment of one-king rule). This was the only similarity between Machiavelli and Kautilya. We can show many such similarities and differences between Kautilya and other scholar of other countries.

Here there is a room for conjecture. Machiavelli might have definitely been influenced by Arthasastra and when he wrote his book "The Prince" he became more scheming than Kautilya in portraying political conveniences. The westerners came to India in 15th Centrury. The Portuguese set foot on calicut in 1498. Macchivelli wrote his book 15 years after this. People might wonder whether such short duration of time was ever sufficient for Macchivelli to lay his hands on "Arthasastra". Even before the Portuguase came to India, Arthasastra and many other Indian books might have gone to Arabia and from there to west. Our scholars genuinely proved that our "Panchatantra" was first translated into Arabic and Persian languages in the 8th century and those translations reached the western world later. It would not be improper to hazard a guess that many other books might have found their way to the western soil at different times. It is immensely satisfying to note that our "Iyamiti" (concerned with earth's measurements). Sutra (Rule) or theory) from "Sulbasutra" (This is 2500 years old) was cleverly taken up by western scientists and they popularized it at the "Pythogaras theorem". More over, our own "Leelavati Ganitam" (belonging to 11th or 12th Century A.D.) specifically mentioned the gravitational force which was introduced to the world as "Newton's theory of Gravitation". The western scholars, without batting an eye lid, pilfered much information form Indian Sciences like Mathematics, Astronomy, Philosophy, Poetics and other sciences. They enriched their knowledge by drawing stealthly from the ocean of Indian wisdom and shamelessly proclaimed the theories as their own. It is interesting

In Public domain. Digitization Muthulakshmi Research Academy

to note our great intellectuals are not a whit behind in trumpeting their "discoveries".

The western scholars never topped deriding Indians by picturing them as only being interested in the other world but not in the here and now. When Arthasastra thrust into the world with a bang, the western scholars were at their wits end and did not know what to make of it. They started unnecessary disputes and baseless arguments. One can easily discern how meaningless their arguments were. At last, some good and impartial western scholars put those arguments aside. The tradition of Arthasastra continued, uninterruptedly down the centuries, much before Kautilya. This can be known from Kautilya's many references to the ancient scholars and their theories.

People will be misled by the title of Arthasastra thinking that this is a book on "Economics", Kautilly defined 'Artha" as the life style of man". He also gave another definition of "Artha" a 'planet of men' ("land of man "). Our modern poet Gurajada said "country means not land but men"). Kautilya patiently and adroitly discussed everything each and every thing related to the country and human society at large. Kautilya had the whole world before him only the sky was the limit. So he gave picturesque details of everything as nothing escaped his hawu's eye. He described at length about kings, people, mantris, Amatyas, Different Departments, The Heads of the Departments, Administration, Social Institutions, Crimes, Punishments, Agriculture, Trade, Taxes, Villages, Cities, Forests, Trees, Wild Animals, Chemistry, Indigenous Medicine, Ayurveda, Extension of Kingdom and Kings rule. Some perpetual cynics may raise the question whether such exhaustive list of things could ever come within the scope of this book. That was the methodology those great, great predecessors followed. The subjects introduced in our University curriculum today were not dreamt of by our elder

In Public domain. Digitization Muthulakshmi Research Academy

50 years ago. Previously both political science and public administration were taught as the allied subject of history. Science meant Zoology, Botany and chemistry. The ever so many subjects with new names taught today were integral parts of these three main sciences then. The division was of the subjects was made with the chief motive of facilitating the students to comprehend freely. Arthasastra is certainly "Indian Encyclopedia of Practical or Applied Sciences".

Before the westerners stabilized and established their kingdom in India there is authentic evidence that the Indian rulers followed Arthasastra and applied it in this administrations. Prof. S.R. Kulkarni observed in his book written in Marathi — "Sivatativa Rajanithi Ani Rananithi" observed that Sivaji followed Artha Sastra in his rule. Even after the foreigners monopolized then rule in India, Indians continued their loyalty to Arthasastra, by taking a leaf or two from it and implementing it in their administration. These fact would, once for all, silence the foreign critics, their slavish and blind followers in India and the people belonging to other sects and religions, who sharply and unreasonably criticized Indians for totally lacking in their administrative abilities. One need not blame them for their ignorance. This happened because some of them with to our great ancient books. Some read them with preconceived notions and did not change their status.

Mahamahopadhya Sri T. Ganapati Sastry wrote an excellent commentary to Artha sastra, in some start by name "sreemulam" and published in 1923 in Tiruvananthapuram. This commentary remains a standard commentary even today. Prof. R.P. Kangle brought out its extensive translation, with elaborate meanings and explanations in 1960. Having gone through Prof. Kangles translation Mahamahopadhya Ganapati Sastry's commentary and many

In Public domain. Digitization Muthulakshmi Research Academy

translations of foreign scholars, many Indian scholars came out with their innumerable versions of Arthasastra.

This is a standard book. The language and style of Arthosastra belong to ancient age. one can not comprehend its complete meaning with out the aid of commantaries and traraalations. The striking fact about this book is that a multitude of different things are proposed. Any enterprising and deligent scholar can take up one subject and give his own intelligent interpreation. Sanskrit scholors and Academicians should combinedly observe certain points in this book. Young scholars should grab this oppertunity to propogate and strengthen own ancient knowledge. People, now a days, developed, unfortunately an anathema for books of yore-(like this book or law books, or epics or mythologies or poetic works or plays or philosophical works) contemptuously look down upon them and treat them as untouchables.

This disease was transmitted purposely to us by some of foreigners and this disease is exacerabated day by day. If a critic wants to critically evaluate a book, of yesteryears, he has to go back in time, and read the book wearing that age's spectaces. He should never try to bring in contemporaneity into an ancient book. Then he will develop a positive attitude, appreciate the book's worth even more and draw a lesson or two for his own self development. If the disagrees with a king portion of the book, he can always set it aside. If he weighs the values of previous generations with preconceived notions, if he denies our elders their due, categeorically states that all our forefathers were fools, and the present generation alone is a breed of Intellectuals, he is grossly mistaken. Nothing would be more self-annhilating and hilarious than this. One should always judge things imparrtially.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కౌటిల్యుని అర్థశాస్త్రం - ఒక పరిచయం

మహామహోపాధ్యాయ
ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీః

కౌటిల్యుని అర్థశాస్త్రం - ఒక పరిచయం

ఇతర శాస్త్రాలన్నింటికీ ఉన్నట్లుగానే అర్థశాస్త్రానికి కూడా అతిప్రాచీనమైన చరిత్ర ఉన్నది. అర్థశాస్త్రానికి సంబంధించిన ఈ ప్రాచీన వాఙ్మయంలోని విషయాలన్నీ చక్కగా ఆకళించుకొని, తన అనుభవాన్ని కూడా జోడించి అత్యుత్తమ మైన "అర్థశాస్త్రం" అనే గ్రంథాన్ని రచించిన మహామేధావి కౌటిల్యుడు. కౌటిల్యునికి తలిదండ్రులు పెట్టిన పేరు విష్ణుగుప్తుడు. చణకుని కుమారు డవడం చేత (లేదా 'చణక' అనే ప్రదేశంలో పుట్టడంచేత) చాణక్యుడనే పేరు వచ్చింది. ఈతడు అర్థశాస్త్రంలో కొన్నిచోట్ల కార్యసాధనానికే ప్రాధాన్యం ఇచ్చి కుటిలము లైన మార్గాలు ఉపదేశించినాడనే కారణంచేత 'కౌటిల్యుడు' అనేపేరు తరవాత వచ్చి ఉంటుంది అని కొందరు అంటారు. కౌటిల్యుడు అనేది గోత్రనామం అని శామశాస్త్రిగారి అభిప్రాయము. కొన్ని ప్రకరణాల చివర 'కౌటిల్య'కు బదులు 'కౌటల్య' 'కౌటలీయ' అని కూడ ఉంది.

కౌటిల్యుని గురించీ, అతడు రచించిన అర్థశాస్త్రం గురించీ కొన్ని ప్రాచీన గ్రంథాలలో నిర్దేశాలు ఉన్నా చాలా కాలం వరకూ అది నష్టప్రాయం అయిపోయింది. ఈ అర్థశాస్త్రాన్ని పునరుద్ధరించిన గౌరవం మైసూరు ప్రాచ్యసంశోధనా సంస్థలో అధికారిగా ఉన్న పం. శామశాస్త్రికి దక్కింది. ఆయన ప్రప్రథమంగా ఈ గ్రంథాన్ని గూర్చిన విస్తృత వర్ణనంతో కొన్ని భాగాలు "ఇండియన్ ఎంటిక్వెరీ"లో 1905లో ప్రకటించారు. 1909లో సంపూర్ణగ్రంథాన్ని చక్కగా సంపాదించి ప్రచురించారు. పాండిత్యపూర్ణమైన భూమికలో కౌటిల్యుడు చంద్ర గుప్తుని అమాత్యుడనీ, అతడే అర్థశాస్త్రం రచించినాడనీ, ఆ గ్రంథమే ఇది అనీ సప్రమాణంగా, సయుక్తికంగా ప్రతిపాదించినారు.

ఐతే భారతదేశానికి సంబంధించిన ఇతర గ్రంథాల విషయంలో చేసినట్లుగానే ఈ గ్రంథం విషయంలో కూడా చాలా మంది పాశ్చాత్యులు అనేక సందేహాలు ప్రకటించారు. డా. జౌవీ ఈ అర్థశాస్త్రం క్రీ.శ. మూడవ శతాబ్దిలో ఎవరో రచించి ఉంటారనీ, కౌటిల్యుడనే వాడు కల్పితవ్యక్తి అనీ వ్రాశాడు. ఇంచు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మించుగా వింటర్‌నిట్జ్, కీథ్ మొదలైనవారు కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తీకరించాడు. ఐతే హిల్‌బ్రాట్, హర్టల్, యాకోబీ, స్మిత్ మొదలైన పండితులు శామశాస్త్రిమతాన్నే సమర్థించారు. డా. జస్‌వాల్, ఔవీ చెప్పిన ఆక్షేపణలన్నింటికీ సమాధానం చెప్పుతూ ఇంతటి ఉద్గ్రంథాన్ని వంచనాగ్రంథం అనడం సాహసమే అవుతుందనీ, కౌటిల్యుడు కల్పితవ్యక్తికాడనీ చంద్రగుప్తమౌర్యుని (క్రీ.పూ. 325-273) మహామాత్యుడనీ, క్రీ.పూ. 400 ప్రాంతంలో ఈ గ్రంథం రచించినాడనీ ప్రతిపాదించినాడు. శ్రీ జయచంద్ర విద్యాలంకార్, తమ "భారతీయ ఇతిహాస కీ రూపరేఖా" అనే గ్రంథంలో కీథ్ చూపిన యుక్తుల నన్నింటినీ ఖండించి పై మతాన్ని సమర్థించారు.

అతిప్రాచీనకాలంనుంచీ ఈ అర్థశాస్త్రం ప్రభావం ఇతరగ్రంథాలమీద ప్రసరించింది. నిజానికి సంస్కృతసాహిత్యం మీద అర్థశాస్త్ర -కామశాస్త్రాల ప్రభావం ప్రసరించినట్లుగా మరి ఏ ఇతరశాస్త్రాల ప్రభావం ప్రసరించలేదు. వీటి తరవాత చెప్పదగినది వ్యాకరణశాస్త్రం. కామందకుడు తన నీతిసారంలో (క్రీ.శ. 400 ప్రాంతం) తాను తన గ్రంథాన్ని అర్థశాస్త్రాన్నే ఆధారంగా తీసుకుని వ్రాస్తున్నట్లు, ఆ అర్థశాస్త్రం రచించినవాడు విష్ణుగుప్తాపరనామధేయుడైన కౌటిల్యుడన్నట్లూ, ఈతడే నందవంశాన్ని నిర్మూలించి మౌర్యచంద్రగుప్తుణ్ణి రాజుగా చేసినట్లు స్పష్టీకరించి ఉన్నాడు. కాళిదాసు - భారవి - మాఘాదుల కావ్యాలపైన కూడా అర్థశాస్త్రప్రభావం చాలాచోట్ల కనబడుతుంది. దండి - బాణభట్టులు ఈ గ్రంథాన్ని ఉట్టంకించి ఉన్నారు. క్రీ.శ. 300 ప్రాంతానికి చెందిన పంచతంత్రంలో కూడా చాణక్యుని పేరు పేర్కొనబడింది. క్రీ.శ. 600 ప్రాంతానికి చెందిన విశాఖదత్తుడు ముద్రారాక్షసంలో ఈ కౌటిల్యుని చరిత్రనే కథావస్తువుగా తీసికున్నాడు. ఈ విధంగా కౌటిల్యుడు అతని అర్థశాస్త్రమూ కూడా అతిప్రాచీన కాలంనుంచీ భారతీయవాఙ్మయంలో స్థిరమైన చోటు చేసుకోవడంలో ఆశ్చర్యం లేదు కాని కొందరు ఏతదీయయాథార్థ్యాన్ని శంకించడమే ఆశ్చర్యజనకంగా ఉంది.

అర్థశాస్త్రంలో 15 అధికరణాలు ఉన్నాయి. ఒక్కొక్క అధికరణం కొన్ని అధ్యాయాలుగా విభజింపబడింది. మొత్తం 150 అధ్యాయాలు ఉన్నాయి. సాధారణంగా ప్రధానవిభాగం అధ్యాయాలుగాను, తదనంతరవిభాగం అధికరణా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లుగాను ఉంటుంది. కౌటిల్యుడు చేసిన విభాగం దానికి విరుద్ధంగా ఉన్నది. వాత్స్యాయనుని కామసూత్రంలో అర్థశాస్త్రానుకరణచ్ఛాయలు అధికంగా కనబడుతున్నాయి. అందులో కూడా అధికరణాధ్యాయవిభాగం ఈ విధంగానే ఉన్నది. ఈ రెండు శాస్త్రాల రచయిత ఒకడే అనేవారు కూడా ఉన్నారు. కావ్యమీమాంసలో రాజశేఖరుడు కూడా ఈ పద్ధతినే అవలంబించాడు.

దాదాపు 6000 గ్రంథాల (32 అక్షరాలు ఒక గ్రంథం, గద్యగ్రంథమైనా, పద్యగ్రంథమైనా ప్రతి గ్రంథాన్నీ ఈ గ్రంథసంఖ్యతో లెక్క పెట్టడం సంస్కృతశాస్త్ర సంప్రదాయం) ఈ అర్థశాస్త్రం అతిసులభమైన శైలిలో, సూత్రాల వలె ఉండే చిన్న చిన్న వాక్యాలలో వ్రాయబడింది. అక్కడక్కడ శ్లోకాలు కూడా ఉన్నాయి. ఈ గ్రంథంలో రాజ్యానికి ఉండవలసిన అంగాలూ, పరిపాలనావిధానమూ, సమాజంలో ఉన్న వ్యక్తుల కర్తవ్యాలూ మొదలైన ఎన్నో విషయాలు స్పష్టంగా, విస్తృతంగా ప్రతిపాదించబడి ఉన్నాయి.

ప్రాచీన అర్థశాస్త్రవేత్తలైన శుక్ర బృహస్పతులకు నమస్కారం చేసి "నమః శుక్ర బృహస్పతిభ్యామ్" అన్న వాక్యంతో ప్రారంభం అవుతుంది అర్థశాస్త్రం. గ్రంథ ప్రారంభంలో తాను చెప్పబోయే విషయాల సూచిక నిచ్చినాడు కౌటిల్యుడు. "వినయాధికరణం" అనే మొదటి అధికరణంలో, మొదటి అధ్యాయంలో ఆన్వీక్షకి, త్రయి, వార్త, దండనీతి అని నాలుగు విద్యలున్నా యని చెప్పి వీటిద్వారా ధర్మాధర్మజ్ఞానం సంపాదించుకోవా లని చెప్పబడింది. సాంఖ్యము, యోగము, లోకాయతము వీటికి ఆన్వీక్షకి అని పేరు. ఇక్కడ లోకాయతము అనేదానికి లౌకికవిషయజ్ఞానము అనే అర్థం చెపితే యుక్తంగా ఉంటుంది. ఇది సర్వవిద్యలకు ఉపాయ మంటాడు కౌటిల్యుడు.

రెండవ అధ్యాయం :- త్రయి అనగా ఋగ్యజుఃసామవేదాలు. అథర్వవేద ఇతిహాసవేదాలు కూడా వేదాలే. నాలుగు వర్ణాల, నాలుగు ఆశ్రమాల సంక్షిప్త పరిచయం.

మూడవ అధ్యాయం :- వార్త అనగా వ్యవసాయము, పశుపాలనము, వర్తకము. దీనివల్ల ధనం సంపాదించాలి. ఇంక దండమనేది ఆన్వీక్షకీ త్రయీవార్తల యోగక్షేమానికి సాధనం. అందుచేత దండం ప్రధానమైనది. ఐతే కౌటిల్యుని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అభిప్రాయం ప్రకారం దండం విషయంలో తీక్ష్ణత్వమూ పనికిరాదు. మృదుత్వమూ పనికిరాదు. తీక్ష్ణంగా దండించే రాజును సన్న్యాసులు మొదలైనవాళ్లు కూడా ద్వేషిస్తారు; ఇంక గృహస్థులమాట చెప్పాలా. మృదుదండన ఇచ్చేరాజుని ప్రజలు లోకువ కడతారు. అసలు దండించేవాడే లేకపోతే సమాజంలో "మాత్స్యన్యాయం" ప్రబలుతుంది. పెద్దచేప చిన్నచేపను మింగేసినట్లు బలవంతుడు దుర్బలుణ్ణి పీడిస్తాడు. అందుచేత అవసరాన్ని బట్టి బాగా ఆలోచించి దండం ఉపయోగించాలి. **"తీక్ష్ణదణ్డో హి భూతనాముద్వేజనీయయః, మృదుదణ్డః పరిభూయతే, యథార్హదణ్డః పూజ్యః ... అప్రణీతోహి మాత్స్యన్యాయముద్భావయతి, బలీయానబలం హి గ్రసతే దణ్డధరాభావే"** (13)

"వృద్ధసంయోగము అనే నాలుగో అధ్యాయంలో రాజు వృద్ధసేవ చేసి వివిధవిద్యలు ఎలా సంపాదించాలో, వినయం ఎలా నేర్చుకోవాలో చెప్పబడింది. రాజ్యం పాలించదలచుకొన్నవాడు కామక్రోధాదులకి లొంగిపోకుండా ఇంద్రియాలను జయించాలి అని చెపుతూ "ఇంద్రియజయము" అనే ఐదో అధ్యాయంలో కామాదులకు లొంగిపోవడం వల్ల నశించిన కొందరు రాజుల్ని ఉదాహరణగా చూపించాడు కౌటిల్యుడు.

"అమాత్యనియుక్తి" అనే ఏడవ అధ్యాయంలో ఎలాంటి వారిని అమాత్యులుగా నియమించాలి అనే విషయం చెప్పబడింది. "రాజు తనకి బాగా పరచితులైన సహాధ్యాయులను అమాత్యులుగా నియమిస్తే మంచి" దని భారద్వాజు డన్నాడట. "వాళ్లు లోకువ కడతారు. అందుచేత తనతో సమానవ్యసనాలు, రహస్యమైన అలవాట్లు ఉన్నవాళ్లను నియమిస్తే వాళ్లు తమను ఎక్కడ బయటపెడతాడో అని రాజుకు భయపడుతూ ఉంటారు" అని విశాలాక్షు డన్నాడట. "తన మర్మాలు వాళ్ళకి తెలుసు కాబట్టి రాజు, వాళ్ళు ఏమి చేసినా నిస్సహాయుడుగా ఉండిపోవలసి వస్తుంది. అందుచేత తనకి ప్రాణాపాయసమయంలో అడ్డుపడిన వాళ్ళని అమాత్యులుగా చేసుకోవాలి రాజు" అని పరాశరు డన్నాడట. "అది రాజభక్తి అయితే కావచ్చును కాని బుద్ధిగుణం కాదు. అందుచేత ఏవైనా రాజకార్యాలని చక్కగా సామర్థ్యంతో నిర్వహించినవాళ్ళని నియమించాలి" అని పిశును డన్నాడట. "వాళ్ళని కాదు; పితృపితామహక్రమంలో వస్తున్న అమాత్యకుటుంబాలకి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చెందినవారిని నియమించాలి" అని హేమదంతుడు అన్నాడట. "వాళ్ళు రాజుగారి అధికారాలన్నీ స్వాయత్తం చేసుకొని రాజునే అడించడానికి ప్రయత్నిస్తారు. అందుచేత క్రొత్తవాళ్ళని వేసుకుంటే వాళ్లు రాజుకు భయపడుతూ ఉంటారు" అని వాతవ్యాధి అన్నాడట. "అట్లుకాదు; ఎంత శాస్త్రజ్ఞానం ఉన్నా కర్మ నిర్వహణంలో అనుభవం లేనివాడు ఏదైనా చిక్కు సమస్య రాగానే తబ్బిబ్బు అయిపోతాడు. అందుచేత గుణాలకే ప్రాధాన్యం ఇచ్చి అభిజన - ప్రజ్ఞా - శౌచ (Integrity) శౌర్యానురాగాలు ఉన్నవాళ్ళని అమాత్యులుగా చేసుకోవాలి" అని బాహుదంతీపుత్రుడు అన్నాడట. ఈ విధంగా అందరి మతాలూ చెప్పి **"సర్వముపపన్న మితి కౌటిల్యః; కార్యసామర్థ్యాద్ధి పురుషసామర్థ్యం కల్ప్యతే, సామర్థ్యతశ్చ"** అని అంటాడు కౌటిల్యుడు. అనగా వీళ్ళందరు చెప్పినదీ నిజమే. ఐతే పనిని పట్టి పురుషుణ్ణి నిర్ణయించుకోవాలి కాని వీడే ఉండాలి; వాడు కాదు అని అనడం మంచిది కాదు అని అర్థం. అందుచేత పైన చెప్పిన అన్ని రకాల వ్యక్తులనుంచి కూడా కార్యానుసారంగా ఎన్నుకొని అమాత్యులను నియమించుకోవాలి. ఐతే వీళ్ళని మంత్రిగా మాత్రం చేసుకోకూడదు అంటాడు.

"విభజ్యామాత్యవిభవం దేశకాలౌ చ కర్మ చ,
అమాత్యాః సర్వ ఏవైతే కార్యాః స్యుర్న తు మన్త్రిణః".

(అర్థశాస్త్రంలో అనేకప్రదేశాలలో ఇలాంటి విషయాలు గూర్చి చర్చించేటప్పుడు కౌటిల్యుడు ఈ విధంగా ప్రాచీనుల అభిప్రాయాలు చెప్పి చివరకు తన అభిప్రాయం చెపుతూ ఉంటాడు).

దీనిని పట్టి రాజుకు చాలా సన్నిహితంగా మంత్రం (ఆలోచన) చెప్పకలిగిన వాడు మంత్రి; చెప్పిన కార్యాలు చేసే వాళ్లు అమాత్యులు అనే భేదం మంత్రి - అమాత్యులలో ఉన్నట్లు తెలుస్తున్నది. బహుశా అమాత్యుల స్థానం నేటి కార్యదర్శుల స్థానం వంటిది అయి ఉండవచ్చు. ఈ ఘట్టంలోనే ఈ పదాలు వేరు వేరు అర్థాలలో ఉపయోగింపబడినవి.

ఎనిమిదవ అధ్యాయంలో ఎట్టివారిని మంత్రిగాను, పురోహితుడుగాను నియమించాలి అనే విషయం చెప్పబడింది. తన దేశంలో పుట్టినవాడు, సద్వంశంలో పుట్టినవాడు, దుర్గుణాలు లేనివాడు, లలితకళలలో నిపుణుడు, అర్థశాస్త్రజ్ఞుడు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బుద్ధిమంతుడు, ధారణాశక్తి కలవాడు, నేర్పు కలవాడు, ఉత్సాహప్రభావాలు కలవాడు, కష్టాలు వచ్చినా సహించగలవాడు, శుచియైనవాడు (Man of integrity) స్నేహశీలుడు, దృఢమైన భక్తి కలవాడు, శీల-బల-ఆరోగ్య-గాంభీర్యములు కలవాడు, గర్వం కాని, చాపల్యము కాని లేనివాడు, చూడడానికి బాగుండేవాడు, వైరం తెచ్చి పెట్టనివాడు - ఇట్టివానిని మంత్రిగా నియమించాలి. వేదవేదాంగాలలోను, అథర్వ ప్రక్రియలోను నిష్ణాతుడై దైవ - మానుష ఉపద్రవాలకి ప్రతీకారం చేయగలిగిన వానిని పురోహితుడుగా నియమించాలి.

ఎరలు చూపి రహస్యంగా అమాత్యుల శౌచాన్ని ఎలా పరీక్షించాలో తొమ్మిదో అధ్యాయంలో చెప్పబడింది. 10, 11 అధ్యాయాలలో గూఢచారుల నియుక్తి, వాళ్ళ పరీక్ష విశదీకరింపబడ్డాయి. రాజు తన రాష్ట్రంలో ఉన్న సామాన్య ప్రజలను, ప్రధానులైన ప్రజలను ఏ విధంగా వశంలో ఉంచుకోవాలో 12వ అధ్యాయంలో చెప్పబడింది. శత్రురాజ్యంలో ఉన్న ప్రజలను ఏదో విధంగా మోసగించి తనకు వశం అయేటట్లు చేసుకొనే పద్ధతులు 13వ అధ్యాయంలో చెప్పబడ్డాయి.

"అధికారం" అనే 14వ ప్రకరణం : రాజు ఉత్తములైన మంత్రులతో కలిసి మంత్రణం చెయ్యాలి. మంత్రుల సంఖ్యను గూర్చిన పూర్వాచార్యుల మతాలను చెప్పి చివరకు కౌటిల్యుడు ముగ్గురు - నలుగురు మంత్రులతో ఆలోచించడం మంచిది అని అంటాడు. ఒక్కడితోటే చేస్తే సమస్య తెగదు. ఆ మంత్రి ఎదురు తిరగవచ్చు కూడా. ఇద్దరు మంత్రులతో చేస్తే వాళ్ళిద్దరూ సులభంగా ఏకం అయి రాజును పెడదారి పట్టించవచ్చును. నలుగు రుంటేనే చాలావరకు ఈ ప్రమాదాలు ఉండవు. మంత్రాలకి ఐదు అంగాలట :-

"కర్మణామారమ్భోపాయః, పురుషద్రవ్యసంపత్, దేశకాలవిభాగః, వినిపాతప్రతీకారః, కార్యసిద్ధిరితి పఞ్చాఙ్గో మన్త్రః"

"పనులు చేపట్టడానికి ఉపాయము, పురుషబల - ధనబలాలు, దేశకాలాల విభాగము, విఘ్నాలకి ప్రతిక్రియ, కార్యసిద్ధి" మంత్రిపరిషత్తులో ఎంతమంది ఉండాలి అని ప్రశ్న. పన్నెండుగురు ఉండాలని మనుమతానుయాయులు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పదహారుగురు అని బృహస్పతి మతం వాళ్ళు, ఇరవై మంది అని శుక్రాచార్యమతం వాళ్లు, సామర్థ్యాన్ని పట్టి సంఖ్యానిర్ణయమని కౌటిల్యుడు. దగ్గర ఉన్నవాళ్ళని పిలిపించి వాళ్ళతో మంతనాలు చెయ్యాలి. దూరంగా ఉన్నవాళ్ళతో లేఖలద్వారా సంప్రతించాలి. ఈ సందర్భంలో, ఇంద్రుడు సహస్రాక్షు డెందు కయ్యాడో చెపుతూ కౌటిల్యుడు ఒక వాక్యం వ్రాస్తాడు -

"ఇన్ద్రస్య హి మన్త్రిపరిషదృషీణాం సహస్రమ్, స తచ్చక్షుః. తస్మాదింద్రం ద్వ్యక్షం సహస్రాక్షమాహుః".

ఇంద్రుడి మంత్రిపరిషత్తులో వెయ్యిమంది ఋషులు ఉండేవారట. వాళ్ళే ఆయనకి నేత్రాలు. అందుచేత అతడు అసలు రెండు నేత్రాలవాడే అయినా సహస్రాక్షుడనే పేరు వచ్చినదట.

15వ అధ్యాయంలో దూతలు, వాళ్ళ లక్షణాలు వివరించబడ్డాయి. "రాజపుత్ర దర్శనం" అనే 16వ అధ్యాయంలో, రాజు తన పుత్రులను ఎలా పెంచుకోవాలో, వాళ్ళనుండి తిరుగుబాటు ప్రమాదము రాకుండా ఎలా చూచు కోవాలో చెప్పబడింది. అవసరమైతే వాళ్ళను కూడా ఎలా నశింపచెయ్యాలో చెప్పబడింది. తండ్రి అనుమానాలకి గురి అయిన రాజపుత్రుడు ఏమి చెయ్యాలో 17వ అధ్యాయంలో చెప్పబడింది.

రాజు పగలు ఎనిమిది భాగాలుగానూ, రాత్రి ఎనిమిది భాగాలుగానూ విభజించి ఏ ఏ పనులు (రాజ్యకార్యాలూ, స్వీయకార్యాలూ) చెయ్యాలో 18వ అధ్యాయంలో వర్ణింపబడింది. రాజ్యవ్యహారాలు చూచేటప్పుడు తన దగ్గరికి వచ్చేవాళ్ళ నెవరినీ ఆపకుండా అందరితోటి కలవాలట. అట్లా కాకపోతే ప్రజలకోపానికి గురి అవుతాడు. ఆత్యయికకార్యాలు ఏవైనా (Urgent work) ఉంటే వెంటనే చూడాలి. కాలాతిపాతం (Postponement) చేయకూడదు. అలా చేస్తే ఆ పని కృచ్ఛ్రసాధ్యం (అతి కష్టం మీద సాధించతగినది) ఐనా అవుతుంది లేదా అసాధ్యం అయిపోతుంది.

**"సర్వమాత్యయికం కార్యం శృణుయాన్నాతిపాతయేత్,
కృచ్ఛ్రసాధ్యమతిక్రాన్తమసాధ్యం వా విజాయతే"**

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రజల సుఖంలోనే రాజు సుఖం ఉన్నది; ప్రజల హితంలోనే రాజు హితం ఉన్నది. రాజుకు తనకు ప్రియమైనది హితం కాదు. ప్రజలకు ప్రియమైనదే రాజుకు కూడ హితము.

"ప్రజాసుఖే సుఖం రాజ్ఞః ప్రజానాం చ హితే హితమ్,
నాత్మప్రియం హితం రాజ్ఞః ప్రజానాం తు ప్రియం హితమ్."

"నిశాన్తప్రణిధి" అనే 19వ అధ్యాయంలో రాజు తన ప్రాసాదంలోను, అంతఃపురం లోను ఎట్టి జాగ్రత్తలను తీసుకోవలెనో, విషాదులవలన ఎలా రక్షించుకోవలెనో చెప్పబడింది. కోటలోనికి వచ్చే ప్రతివస్తువునూ, బైటికి వెళ్ళే ప్రతివస్తువును కూడా రిజిస్టరులో ఎక్కించుకోవాలి. ప్రతి వస్తువుమీదా రాజముద్ర ఉండాలి.

"సర్వం చావేక్షితం ద్రవ్యం నిబద్ధాగమనిర్గమమ్,
నిర్గచ్ఛేదధిగచ్ఛేద్వా ముద్రాసంక్రాన్తభూమికమ్".

"ఆత్మరక్షితకం" అనే 20వ అధ్యాయంలో రాజు స్వీయరక్షణ విషయంలో ఎట్టి జాగ్రత్తలను తీసుకోవాలో చెప్పబడింది. ఎంతో పరిచయం ఉన్నవాళ్ళని కాని దగ్గరికి రానీయకూడదు. అన్నాదులలో విషం కలిపితే తెలుసుకొనే ఉపాయాలు వివరించబడ్డాయి. ధరించే వస్త్రాలంకారాదులను కూడా బాగా పరీక్షించి ధరించాలి. యానోద్యానాదులలో కూడా ఎంతో మెలకువగా ఉండాలి.

రెండవ అధికరణానికి "జనపదనివేశము" అని పేరు. మొదటి అధ్యాయంలో గ్రామాల నిర్మాణము, జలమార్గసేత్వాది నిర్మాణము మొదలైన విషయాలు చెప్పబడ్డాయి. బాల-వృద్ధ-వ్యాధిగ్రస్త-అనాథులను రాజు పోషించాలి. చిన్నపిల్ల వాడు పెద్దవాడయేవరకూ అతని ఆస్తిని గ్రామస్తులు కాపాడాలి. భార్యను, పిల్లలనూ, తల్లిదండ్రులనూ, అప్రాప్తవ్యవహారాలైన (మైనర్లయిన) సోదరులనూ, అవివాహితులైన చెల్లెండ్రను, భర్తలు లేని సోదరీలను, శక్తి ఉండికూడా పోషించనివాళ్ళని శిక్షించాలి. ఐతే పైన చెప్పినవాళ్ళు పతితు లయినట్లయితే పోషించకపోయినా తప్పు లేదు. తల్లినిమాత్రం పతితయైనా పోషించవలసినదే. కుటుంబానికి దారి చూపించకుండా ఎవడైనా సంన్యసించినా, స్త్రీకి సంన్యాసం ఇప్పించినా వానిని శిక్షించాలి. వాన ప్రస్థులున్నా తప్పు లేదు కాని గ్రామంలో సంన్యాసుల్ని ఉండనివ్వకూడదు. సహకార

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంఘాలు తప్ప మరే సంఘాలుకాని సంస్థలుకాని ఉండకూడదు. ఉద్యానాలు కాని విహారశాలలు కాని, నటనర్తక గాయకాదులు కాని గ్రామాలలో ఉండకూడదు. వాళ్ళవల్ల వ్యవసాయానికి విఘ్నం కలుగుతుంది.

"భూమిచ్ఛిద్రవిధానం" అనేది రెండవ అధ్యాయం. వ్యవసాయానికి ఉపయోగించని భూములను పశుగ్రాసం కోసం విడిచిపెట్టాలి. రెండు క్రోసుల (4 మైళ్లు) ప్రమాణం గల అరణ్యభాగాన్ని బ్రాహ్మణులు వేదాధ్యయన-యజ్ఞాద్యనుష్ఠానాలు చేసుకోవడానికి విడిచిపెట్టాలి. అనేక వృక్షాలూ, గోళ్లూ, కోరలూ తీసివేసిన మృగాలూ ఉన్న వనాన్ని రాజుకి విహారంకోసం ఏర్పరచుకోవాలి. వివిధదేశాలలో ఉండే మృగాలతో ఒక మృగవనం (Zoo) ఏర్పాటు చేయాలి. రాష్ట్రం పొలిమేరలలో ఏనుగులతో నిండిన దట్టమైన నాగవనం నిర్మించాలి.

దుర్గవిధానము, దుర్గనివేశము అనే 3,4 అధ్యాయాలలో జలదుర్గ - పర్వతదుర్గ - ధాన్వన (ఎడారి) దుర్గ - వనదుర్గాల నిర్మాణమూ, వాటిలో వివిధగృహాల నిర్మాణమూ, బాటలు వేయడము మొదలైన అంశాలు వివరింపబడ్డాయి. "సన్నిధాతృనిచయకర్మ" అనే ఐదో అధ్యాయంలో కోశగృహనిర్మాణమూ, కోశాధ్యక్షుని కర్తవ్యాలూ వివరింపబడ్డాయి. ఎవరైనా చెడ్డనాణాలు తెచ్చినప్పుడు పరీక్షించి, వాటిని అక్కడనే ఛేదించివేసి, ఆ తెచ్చిన వానిని కఠినంగా దండించాలి. ధాన్యాదులలో కల్తీసరుకు తెచ్చిన వానిని కూడా దండించాలి. కోశాధ్యక్షుడు బైటనుంచి ఎంత ఆదాయం వచ్చిందో, నగరం నుంచి ఎంత వచ్చినదో, ఎంత వ్యయమై ఎంత మిగిలిందో నూరుసంవత్సరాల లెక్కలు కూడా వెంటనే చెప్పగలిగిన స్థితిలో ఉండాలి.

"బాహ్యమభ్యన్తరం చాయం విద్యాద్వర్షశతాదపి,
యథా పృష్టో న సజ్జేత వ్యయశేషం చ దర్శయేత్"

"సమాహర్తృసముదయప్రస్థాపనం" అనే 6వ అధ్యాయంలో సమాహర్త (Collector of Taxes) చేయవలసిన విధులు, "అక్షపటలగాణనిక్యాధికారం" అనే 7వ అధ్యాయంలో అక్షపటలం (Account Office)లో గాణనిక్యుడు (Superintendent of Accounts) చేయవలసిన గణనపుస్తకాలను భద్రపరచడం వంటి విధులు, 8వ అధ్యాయంలో రాష్ట్ర ద్రవ్యాన్ని అపహరించే అధికారులకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇచ్చే దండమూ వివరించబడ్డాయి. రాజధనాన్ని అధికారులు ఏ విధంగా కాజేస్తూ ఉంటారో చెపుతూ అందుకు వాళ్లు అవలంబించే 40 ఉపాయాలు (రిజిష్టర్లు సరిగా వ్రాయకపోవడం, లెక్కలు తారుమారుచేయడం వంటివి) వర్ణింపబడ్డాయి.

9వ అధ్యాయంలో అధ్యక్షుల మీద (Heads of the Departments) సర్వధా నిఘా వేసి ఉండాలనీ, డబ్బులో మసిలేవాళ్లు డబ్బు తినకుండా ఉండలేరు కాబట్టి చాలా జాగ్రత్తగా పర్యవేక్షిస్తూ ఉండాలనీ చెప్పబడింది. విషమైనా, తేనెయైనా నాలిక మొదటిదాకా వెళ్ళినతరువాత దానిని మింగకుండా ఉండడము ఎంత అశక్యమో, డబ్బు మధ్య మసలే రాజాధికారులు కొద్దిగానో గొప్పగానో తినకుండా ఉండలేరట.

"యథా హ్యనాస్వాదయితుం న శక్యం జిహ్వాతలస్థం మధు వా విషం వా,
అర్థస్తథాహ్యర్థచరేణ రాజ్ఞః స్వల్పోఽప్యనాస్వాదయితుం న శక్యః".

"శాసనాధికారం" అనే 10వ అధ్యాయంలో రాజ్య పరిపాలనకు సంబంధించిన వివిధశాసనాలు వ్రాయించే పద్ధతి చెప్పబడింది. ఈ సందర్భంలో భాషకి సంబంధించిన విషయాలు కూడా కొన్ని చెప్పబడ్డాయి. లింగ - వచన - కారక - క్రియాదులు సరిగా ప్రయోగించకుండా చేసే అపశబ్దాలను పరిహ రించాలి. సంప్లవం అనే దోషం అనగా వర్గాన్ని (Punctuation mark) ఉంచ వలసిన చోట ఉంచక, ఉంచకూడనిచోట ఉంచడం వంటి దోషం లేకుండా చూచుకోవాలట.

"కోశప్రవేశ్యరత్నపరీక్ష" అనే 11వ అధ్యాయంలో కోశాధ్యక్షుడు ఏ ఏ వస్తువులను కోశంలోనికి తీసుకొనవచ్చునో చెప్పబడింది. ఈ సందర్భంలో వివిధ రత్నజాతులూ, అగరుచందనాదివస్తువులూ, వివిధవస్త్రాదులూ వర్ణించబడినాయి.

"ఆకరకర్మాన్తప్రవర్తనం" అనే 12వ అధ్యాయంలో వివిధఖనిజాల సంగ్రహమూ, విక్రయమూ, "అక్షశాలాయాం సువర్ణాధ్యక్షః" అనే 13వ అధ్యాయంలో సువర్ణాధ్యక్షుడు వెండి బంగారాల విషయంలో తీసుకోవలసిన ప్రత్యేకమైన జాగ్రత్తలూ చెప్పబడ్డాయి. 14వ అధ్యాయంలో - సౌవర్ణికుడు (రాజ్యంలో ఉండే ప్రధానస్వర్ణకారుడు) ప్రజలకు అలంకారాలు ఏ విధంగా చేయించి ఇవ్వాలి అనే విషయమూ, ప్రసంగవశంచేత స్వర్ణకారులు సువర్ణాన్ని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అపహరించడానికి అవలంబించే విధానాలు వివరింపబడ్డాయి. 15వ అధ్యాయంలో కోష్ఠాగారాధ్యక్షుడు (కొఠారి) వివిధ ధాన్యాదులను సేకరించేటప్పుడు అవలంబించ వలసిన పద్ధతులు, వాటి ప్రమాణ - మూల్య నిర్ణయాదులు చెప్పబడినవి. 16వ అధ్యాయంలో పణ్యాధ్యక్షుడు (Chief supervisor of markets) వివిధ వస్తువులను ఏ విధంగా సేకరించాలో, ఏ విధంగా విక్రయించాలో వివరింప బడింది. దీనినిపట్టి వర్తకవ్యాపారం అంతా చాలావరకు ప్రభుత్వం ద్వారానే జరిగేదన్నట్లు తెలుస్తూన్నది. 17వ అధ్యాయంలో కుప్యాధ్యక్షుని (Head of the forest department) కర్తవ్యాలూ, అడవుల్లో లభించే మంచి కఱ్ఱ ఇచ్చే, ఉత్తమజాతి వృక్షాలూ, ఇతరవస్తువులూ వర్ణింపబడ్డాయి. 18వ అధ్యాయంలో వివిధ ఆయుధాల వర్ణనచేసి, ఆయుధాగారాధ్యక్షుని కర్తవ్యాలు నిరూపించబడ్డాయి. 19వ అధ్యాయంలో తూకాలు, కొలతలు పరీక్షించే అధికారి (పౌతవాధ్యక్షుడు) కర్తవ్యాలు, ధరలు నిర్ణయించే విధానమూ చెప్పబడ్డాయి. 20వ అధ్యాయంలో మానాధ్యక్షుడు దేశకాలాల కొలతలు తెలుసుకొని ఉండాలి అని చెప్పి ఆ కొలతలన్నీ ఇవ్వబడ్డాయి. 21వ అధ్యాయంలో శుల్కాధ్యక్షుని (అమ్మకం పన్నుల అధికారి) కర్తవ్యాలు చెప్పబడ్డాయి. శుల్కవ్యవహారాధ్యాయం (22)లో ఏ వస్తువు మీద ఎంత శుల్కం వెయ్యాలో చెప్పబడింది. సూత్రాధ్యక్షాధ్యాయం (23)లో అనేక రకాలైన దారాలు, వాటిధరలు, త్రాళ్లు మొదలైన వాటిని గూర్చి చెప్పబడింది. ఈ విషయాలన్నీ పర్యవేక్షించే రాజకీయాధికారి "సూత్రాధ్యక్షుడు". సీతాధ్యక్షాధ్యాయంలో (24) వ్యవసాయానికి సంబంధించిన విషయాలు చర్చించబడినవి. సీతాధ్యక్షుడు అన్ని వృక్షాలకీ, సస్యాదులకీ సంబంధించిన బీజాలను భద్రపరచి ఉంచాలి. తగినవారికి ఇచ్చి చల్లించాలి. వ్యవసాయం చేయించడానికి ప్రభుత్వానికి శక్యం కాని భూములను సగం పంట ఇచ్చేటట్లు నిర్ణయించి దున్నుకునే వాళ్ళకి ఇవ్వాలి. ఎవరైనా స్వయంగా తాము నిర్మించిన చెరువులు మొదలైనవాటినుండి నీరు తీసుకొని పండిస్తే వాళ్లు 5వ వంతు రాజుకు ఇవ్వాలి. స్రోతోయంత్రంద్వారా (నీళ్లు తోడే యాతాము వంటిది) నీరు పారించి పండిస్తే మూడవ వంతు ఇవ్వాలి. నదీ-సర-స్తటాక-కూపాదుల నుంచి నీరు తీసికొని పండిస్తే నాల్గవ వంతు ఇవ్వాలి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

25వ అధ్యాయంలో సురాధ్యక్షుని కర్తవ్యాలు చెప్పబడ్డాయి. కల్లు తయారు చేసే ప్రదేశాలు పర్యవేక్షిస్తూ ఉండాలి. కొన్నిచోట్ల అవసరానుగుణంగా కల్లుదుకాణాలు తెరిపించాలి. ఆ స్థానాలలో తప్ప మరెచ్చటనైనా కల్లు తయారుచేసే వారికి 600 పణాల దండం విధించాలి. మంచివాళ్ళే అన్న పేరున్న వాళ్ళు కుడుబంలో నాల్గవ వంతుగాని, సగం కాని, ఒక కుడుబం కాని, ప్రస్థం కాని, అర్ధప్రస్థం కాని సురను తమతో తీసుకొని వెళ్ళవచ్చు. ఇతరులు పానాగారాలలోనే త్రాగాలి. ఈ ప్రదేశాలలో చాలామంది దొంగలు దొరుకుతారు కాబట్టి వాళ్ళమీద ఒక కన్ను వేసి ఉంచాలి. పానాగారాలలో చాలా గదులు, శయనాసనాదులూ గంధమాల్యోదకాదులూ ఏర్పాటు చెయ్యాలి. ఈ సందర్భంలో అనేక రకాల మద్యాలు వర్ణించబడినాయి.

26వ అధ్యాయంలో సూనాధ్యక్షుడు (మాంస విక్రయశాలల పర్య వేక్షణాధికారి) చేయవలసిన కర్తవ్యాలు, మాంసపరీక్ష మొదలైనవి చెప్పబడినాయి. నిషేధించబడిన అరణ్యాదులలో ఉన్న పశుపక్ష్యాదులను చంపేవారిని తీక్షణంగా దండించాలి. 27వ అధ్యాయంలో వేశ్యలు, వారి పర్యవేక్షణం మొదలైన విషయాలు చెప్పబడినాయి. ఈ విషయాల అధికారి గణికాధ్యక్షుడు. రాజు అవసరాన్ని పట్టి సంజ్ఞలూ, (వేషాలు) అనేక భాషలూ తెలిసిన నటనర్తకాదుల భార్యలను తన వశం చేసుకొని, శత్రువుల వినాశనానికి ఉపయోగించుకోవాలి.

"సంజ్ఞాభాషాన్తరజ్ఞాశ్చ స్త్రియస్తేషామనాత్మసు,
చారఘాతప్రమాదార్థం ప్రయోజ్యా బన్ధువాహనాః".

నదీ సముద్రాదులలో నావలను నడిపేవాళ్ళను పర్యవేక్షించి వాళ్ళ దగ్గర సుంకాలు తీసుకొనేవాడు నావాధ్యక్షుడు. అతని కర్తవ్యాలని గూర్చి 28వ అధ్యాయంలో చెప్పబడింది. 29-33 అధ్యాయాలకు వరసగా "గోధ్యక్షః" "అశ్వాధ్యక్ష" "హస్త్యధ్యక్షః" హస్త్యధ్యక్షః - హస్తిప్రచారశ్చ" "రథాధ్యక్షః - సేనాపతి ప్రచారశ్చ" అని పేర్లు. గోవులు, అశ్వాలు, ఏనుగులు, రథాలు వీటికి సంబంధించి అధికారుల కర్తవ్యాలు, వాటిలో భేదాలు, వాటి పోషణాదులు వర్ణించబడినాయి. "ముద్రాధ్యక్షః - వివీతాధ్యక్షః" అనే 34వ అధ్యాయంలో ముద్రాధ్యక్షుని (రాజుగారి సీలు ఉపయోగించే అధికారి) అధికారాలు చెప్పబడ్డాయి. నగరంలో ప్రవేశించే వారైనా, నగరంనుంచి బైటకు వెళ్ళేవారికైనా ఒక మాషం (ఒక నాణెము) తీసుకొని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ముద్ర (పాస్) ఇవ్వాలి. ముద్రలేకపోయినా, తప్పుడు ముద్ర చూపించినా అట్టివారు దండనార్హులు. విదేశీయులైతే అధికదండం. వివీతాధ్యక్షుడనగా అడవులలో సంచరించేవారిమీద నిఘా ఉంచే అధికారి.

"సమాహర్తృప్రచారం" అనే 35వ అధ్యాయంలో సమాహర్త (Revenue Collector) చేయవలసిన పనులు చెప్పబడ్డాయి. తన క్రింద ఉన్న జనపదాన్ని నాలుగు భాగాలుగా విభజించి వాటికి సంబంధించిన విషయాలన్నీ (ధాన్య - పశు - హిరణ్యాలు, పన్ను మొదలైనవి) ఇది ఇంత అని నిబంధింపచేయాలి (రిజిష్టర్ ఎక్కించాలి). అతని క్రింద గోపుడనే అధికారి, ఐదు గ్రామాలను కాని పది గ్రామాలు కాని పర్యవేక్షించాలి. ఇతడు గ్రామం పొలిమేరలు, దున్నే భూమి, పొలాలు, ఆరామాలు, తోటలు, గృహాలు, చైత్యాలు, దేవాలయాలు, వంతెనలు, శ్మశానాలు, సత్రాలు, చలివెందళ్లు, పుణ్యస్థానాలు, అన్నక్షేత్రాలు, మార్గాలు (రోడ్డు) మొదలైన ఆయా గ్రామాలకు సంబంధించిన వివరాలన్నీ తెలుసుకొని ఉంచుకోవాలి. ఇంత మంది చాతుర్వర్ణ్యాల వాళ్లు ఉన్నారు. ఇన్ని పశువులున్నాయి. ఇంత బంగారం ఉన్నది. ఇంతమంది విష్టులు (వెట్టివాళ్లు) ఉన్నారు. ఇంత పన్ను వస్తుంది - ఇలాంటి విషయాలన్నీ తెలుసుకోవాలి. ఎవరు ఏ వృత్తితో జీవిస్తున్నారో, ఆడవాళ్లు ఏ పనులు చేస్తారో, పురుషులు ఏ పనులు చేస్తారో, బాలవృద్ధాదులు ఏమి చేస్తారో తెలుసుకోవాలి. జనపదంయొక్క నాల్గవ భాగం స్థానికుడనే అధికారి పర్యవేక్షణలో ఉంటుంది. అపరాధులను శిక్షించడానికి ప్రదేష్టలు అనే అధికారులు గోపులకీ, స్థానికులకీ సహాయంగా ఉండాలి. సమాహర్త అనేక వేషాలలో గూఢచారులను పంపించి గ్రామాలలో ఏమి ఏమి జరుగుతున్నదో కనిపెడుతూ ఉండాలి.

నగరాధ్యక్షుడు 'నాగరికుడు'. అతడూ, అతని క్రింది అధికారులైన స్థానికుడు, గోపుడు చేయవలసిన పనులు 36వ అధ్యాయంలో చెప్పబడ్డాయి. ధర్మశాలాధికారి పాషండులకి, బాటసారులకీ చోటు ఇచ్చేముందు స్థానికునికి చెప్పాలి. శిల్పులు వర్తకులు మొదలైనవాళ్లు క్రొత్తవాళ్ళకు తమ ఇళ్ళల్లో చోటు ఇవ్వవచ్చు కాని దేశ కాలాలకి విరుద్ధంగా వ్యాపారం చేసేవాళ్ళూ ఇతరుల వస్తువులతో వ్యాపారం చేసేవాళ్ళూ ఎవరైనా వస్తే అధికారులకి తెలపాలి. మద్య మాంసాదులు అమ్మేవాళ్ళూ, అన్నం అమ్మేవాళ్ళూ (హోటలువాళ్లు) వేశ్యలు తమ పరచితులను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇంట్లో ఉంచుకోవచ్చు. అతివ్యయం చేసేవాళ్ళు ఎవరైనా వస్తే అధికారులకి తెలపాలి. ఇలాంటి నియమాలు ఎన్నో చెప్పబడినాయి. ఇళ్లు కాలుతున్నప్పుడు అక్కడ ఉండికూడా ఆర్పడానికి వెళ్ళనివాళ్ళని దండించాలి. ఇంటికి నిప్పు అంటించినవానికి వధ దండం. రథ్య (రోడ్డు) మీద బూడిద పోసినా, మురికినీరు వదలినా, పుణ్యస్థాన-ఉదకస్థానాదులను మలమూత్రాలచేత కలుషితం చేసినా దండించాలి. పిల్లి, కుక్క, నకులము, సర్పము మొదలైనవాటి మృతశరీరాలను గాడిద మొదలైనవాటి మృతశరీరాలను నగర మధ్యంలో వదలినా, నిర్ణీతమైన దారిని కాకుండా మరొక మార్గంలో శవాన్ని తీసుకొని వెళ్లినా దండించాలి. రాత్రి ప్రారంభంలో ఆరు గడియల తరవాత చివరి ఆరు గడియలు రాత్రి ఉన్నప్పుడు రెండు పర్యాయాలు రాజప్రాసాదంధగ్గర తూర్యశబ్దం చేయబడుతుంది. రాత్రి ఆ రెండు రాత్రిఘోషాల మధ్యకాలంలో రాజప్రాసాదప్రాంతంలో తిరిగేవాళ్లు దండనీయులు. నాగరికుడు ప్రతిరోజు జలస్థలమార్గాలూ, సురంగమార్గాలూ, ప్రాకారాలు, గోపురాలు మొదలైనవాటిని పర్యవేక్షిస్తూ ఉండాలి. నడవడిక బాగున్న ఖైదీలనూ, కొందరిని ఏదో ఒక పనిచేయించుకున్న తరవాత విడిచిపెడుతూ ఉండాలి.

మూడవ అధికరణానికి "ధర్మస్థీయం" అని పేరు. మొదటి అధ్యాయంలో ధర్మస్థులైన ముగ్గురు అమాత్యులు కలిసి జనపదసంధి (గ్రామాలసీమ) సంగ్రహణ (పది గ్రామాల కేంద్రం) ద్రోణముఖ (400 గ్రామాల కేంద్రం) స్థానీయా (800 గ్రామాల కేంద్రం)లలో ప్రజల వ్యవహారాలు చూడాలి. ఏ వ్యవహారాలు గ్రాహ్యాలో ఏవి కావో ముందుగా నిర్ణయించుకోవాలి. వాదిప్రతివాదులు చెప్పే మాటలు యథాతథంగా వ్రాసుకోవాలి. సాక్షుల్ని పరీక్షించాలి. తప్పుడు సాక్ష్యం చెప్పేవాళ్ళని శిక్షించాలి. రెండవ అధ్యాయంలో వివాహ-స్త్రీధనాదులను గూర్చి చెప్పబడింది. మన్వాదిధర్మశాస్త్రాలలో చెప్పినట్లుగా బ్రాహ్మ-ప్రాజాపత్య-ఆర్ష-దైవ-గాంధర్వ-ఆసుర-రాక్షస-పైశాచా లనే ఎనిమిది విధాలైన వివాహాలు చెప్పబడ్డాయి. 'వృత్తి' అనీ 'ఆబంధ్యం' అని స్త్రీధనం రెండు విధాలు. రెండు వేలకి తక్కువ కాకుండా (మామగారు మొదలైనవాళ్లు) ఏర్పరచినది వృత్తి. అలంకారాలు ఆబంధ్యం. దీని విషయంలో ఇంత ఉండాలని నియమం లేదు. భర్త మరణించిన స్త్రీ ధర్మకర్మపరు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రాలై ఉండాలనుకున్నప్పుడు కొంత ప్రీతిధనం (ప్రేమపూర్వకంగా ఇచ్చే ధనం) కలిపి ఆమె ధనాన్ని ఆమెకు ఇచ్చివేయాలి. ఇలా తీసుకున్న తరవాత కొంత కాలానికి ఆమె పునర్వివాహం చేసుకొనేపక్షంలో తాను తీసుకున్న ధనాన్ని వడ్డీతో సహా (మొదటి) భర్త బంధువులకి ఇచ్చివేయాలి. ఐతే ఆమె కుటుంబం కావాలనే ఉద్దేశ్యంతో పునర్వివాహం చేసుకుంటూన్న పక్షంలో మామగారూ భర్తా ఇచ్చిన ధనాన్ని వివాహసమయంలో ఆమెకు ఇవ్వాలి. మామగారి ఇష్టం లేకుండా పునర్వివాహం చేసుకొనే స్త్రీకి ఆ ధనం ఇవ్వవలసిన పనిలేదు. ఈ పునర్వివాహం జ్ఞాతులద్వారా అయినపక్షంలో ఆ జ్ఞాతులే ఆమెకు ధనం ఇవ్వాలి. పునర్వివాహం చేసుకొనే స్త్రీకి భర్త ఆస్తిమీద అధికారం ఉండదు. ధర్మబుద్ధి కలదైతే, అనగా పునర్వివాహం చేసుకొనని పక్షాన ఉంటుంది. పుత్రవతియైన స్త్రీ పుత్రుల పోషణాదులకోసమే పునర్వివాహం చేసుకుంటూన్న పక్షంలో ఆ ధనాన్ని పుత్రుల పేర నిర్దిష్టం చెయ్యాలి. ఎవరైనా ఒక స్త్రీ చాలామంది పురుషుల ద్వారా చాలా మంది పుత్రులను కన్న పక్షాన ఏ తండ్రివల్ల వచ్చిన ధనాన్ని ఆ పుత్రుడికే ఇవ్వాలి. ఐతే పుత్రులు లేని స్త్రీ పతివ్రతాధర్మం ప్రకారం పునర్వివాహం చేసుకొనని పక్షంలో పెద్దవాళ్ళదగ్గర ఉంటూ చివరివరకూ తన ధనం అనుభవించవచ్చు. చివరికి అది దాయాదులకి చెందుతుంది. భర్త జీవించి ఉండగా మరణించిన స్త్రీయొక్క ధనాన్ని పుత్రులూ పుత్రికలు పంచుకోవాలి. పుత్రులు లేని పక్షాన పుత్రికలకే చెందుతుంది ఆ ధనం. ఎవరూ లేకపోతే భర్తకి చెందుతుంది. వివాహసయమంలో కట్నంగా ఇచ్చిన సొమ్మును (ఆ స్త్రీ మరణించినప్పుడు) పుట్టింటివాళ్లు తీసుకొనవచ్చును. ఈ విధంగా స్త్రీ ధనానికి సంబంధించిన కొన్ని విషయాలు చెప్పబడ్డాయి. భార్యకి పిల్లలు పుట్టకపోతే భర్త ఎనిమిది సంవత్సరాలు వేచి ఉండాలి. మృతశశిశువును కనిన పక్షాన పది సంవత్సరాలు, ఆడపిల్లలనే కనిన పక్షాన 12 సంవత్సరాలూ నిరీక్షించి, అప్పటికీ పుత్రులు కలగకపోతే రెండవ భార్యను వివాహం చేసుకోవచ్చును. దీనికి విరుద్ధంగా ప్రవర్తించినవాడు శిక్షార్హుడు.

భార్య నీచుడూ, పరదేశప్రవాసి, రాజద్రోహి, ప్రాణఘాతకుడు, పతితుడు, నపుంసకుడు అయిన భర్తతో వివాహచ్ఛేదం చేసుకోవచ్చును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

**"నీచత్వం పరదేశం వా ప్రస్థితో రాజకిల్బిషీ,
ప్రాణాభిహన్తా పతితస్త్యాజ్యః క్లీబోఽపి వా పతిః".**

మూడవ అధ్యాయంలో భార్యాభర్తలు పరస్పరము అతిక్రమించకూడదని చెప్పి అట్లా చేసిన పక్షాన ఇవ్వవలసిన శిక్షలు చెప్పబడినాయి. కౌటిల్యుని ప్రకారం స్త్రీకి 12 సంవత్సరాల వయస్సు, పురుషునికి 16 సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత వాళ్ళు ప్రాప్తవ్యవహారులు (Majors) అవుతారు. అప్పటినుంచీ వాళ్లు రాజశాసనానికి కట్టుబడి ఉండవలసిదే - **"ద్వాదశవర్షా స్త్రీ ప్రాప్తవ్యవహారా భవతి షోడశవర్షః పుమాన్".**

నాల్గవ అధ్యాయంలో కూడా పరస్త్రీ-పరపురుషుల సంపర్కం ఏర్పరచుకొన్న పురుషస్త్రీలకు వివిధ దండాలు చెప్పబడ్డాయి. హ్రస్వప్రవాసంలోనూ, దీర్ఘప్రవాసం లోనూ ఉన్న భర్తకోసం ఒక స్త్రీ ఎంతకాలం పాటు వేచి ఉండాలో విస్తృతంగా చెప్పి తరవాత ఆమె పునర్వివాహం చేసుకొనవచ్చు నని చెప్పబడింది. ఋతుకాలాన్ని వ్యర్థం చేసి పుత్రులను కనకుండా ఉండడం "ధర్మవధ" అని కౌటిల్యుని అభిప్రాయం - **"తీర్థోపరోధో హి ధర్మవధః ఇతి కౌటిల్యః".**

ఐదవ అధ్యాయంలో దాయవిభాగం చెప్పబడింది. తలిదండ్రులు కాని, తండ్రికాని జీవించి ఉన్నంతకాలం పుత్రులకు ఆస్తిమీద అధికారం లేదు. తరవాతనే వాళ్లు దాయవిభాగం చేసుకోవాలి. 6,7 అధ్యాయాలలో దాయవిభాగసందర్భంలో అనేక విధాలైన పుత్రులు, ఎవరికి ఎంత భాగం రావాలి - ఇలాంటి విషయాలు చెప్పబడ్డాయి.

ఎనిమిదవ అధ్యాయంలో వాస్తుకు సంబంధించిన వివాదాలను గూర్చి చెప్పబడింది. గృహము, పొలాలు, ఆరామాలు, సేతుబంధాలు, చెరువులు, గట్లు వీటి కన్నింటికీ వాస్తు వని పేరు. వీటికి సంబంధించిన వివాదాలను సామంతుడు (గ్రామాధికారి) పరిష్కరించాలి. వాస్తువిక్రాయన్ని గూర్చి చెప్పే తొమ్మిదవ అధ్యాయంలో వాస్తువును అమ్మదలచినవాడు ముందుగా గ్రామాధికారికీ, ధనికుడికీ చెప్పి వాళ్ళకి అవసరం లేని పక్షాన ఇతరులకు అమ్మాలి. సరిహద్దులను గూర్చిన తగాదాల విషయం కూడా చర్చించబడింది. 10వ అధ్యాయంలో వాస్తుకు సంబంధించిన తగాదాలలో ఎంత జుర్మానా వెయ్యాలి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

- ఇలాంటి విషయాలు చర్చించబడ్డాయి. కర్షకుడు గ్రామంలోనికి వచ్చి దున్నని పక్షాన ఆ గ్రామస్థులు అతనికి జుర్మానా వెయ్యాలి. కార్మికుడు పని చేయనంటే వాడికి ఇచ్చే కూలికి రెట్టింపు జుర్మానా. సామూహిక పానభోజనాల కోసం ధనం ఇవ్వనివానికి కూడా రెట్టింపు జుర్మానా. ఏవైనా సార్వజనిక మనోరంజనం కోసం చేసే ప్రదర్శనాలకొరకు చందా ఇవ్వనివానినీ అతని కుటుంబాన్నీ కూడా దానిలో పాల్గొననీయకూడదు. రహస్యంగా (దాన్ని) చూచినా, విన్నా రెట్టింపు జుర్మానా. సర్వహితకర మైన పనిలో పాల్గొనక పోయినా అంతే జుర్మానా. ఎవడైనా ఒక వ్యక్తి గ్రామంలో సార్వజనికహితం కోసం ఏదైనా చెపితే అతని మాట గ్రామస్థులందరూ వినాలి. అలా చేయకపోతే 12 పణాలు జుర్మానా. వాళ్ళంతా కలిసి అతనిని కొట్టినట్లయితే ఒక్కొక్కరికి అపరాధానికి రెట్టింపు దండం. చంపితే ఇంకా ఎక్కువ - **"సర్వహితమేకస్య బ్రువతః కుర్యురాజ్ఞామ్, అకరణే ద్వాదశపణో దణ్డః , తం చేత్సంభూయ వా హన్యుః పృథగేషామపరాధద్విగుణో దణ్డః, ఉపహన్తృషు విశిష్టః".** దేశజాతి - కులసంఘాల విషయంలో కూడా ఇంతే. దేశహితం చేసేవాళ్లకి రాజు అండగా ఉండాలి.

"రాజా దేశహితాన్ సేతూన్ కుర్వతాం పథి సంక్రమాన్
గ్రామశోభాశ్చ రక్షాశ్చ తేషాం ప్రియహితం చరేత్".

11వ అధ్యాయంలో ఋణాన్ని గూర్చి చెప్పబడింది. నెలకి 100 పణాలకి 1¼ పణాల వడ్డీ తీసుకోవచ్చు. వ్యాపారం కోసం తీసుకొనే ఋణం ఐతే 5 పణాలు, అడవులలో వ్యాపారం చేసేవాళ్ళనుంచి 10 పణాలు, సముద్రవ్యాపారస్థుల దగ్గర 20 పణాలు వడ్డీ తీసుకొనవచ్చు. అంతకు మించినట్లయితే ధనికుణ్ణి (అప్పు ఇచ్చినవాడు) ధారణికుణ్ణి (అప్పు తీసుకున్నవాడు) సాక్షులని కూడా దండించాలి. 10. సంవత్సరాలు దాటితే కాలదోషం పడుతుంది. దీనికి కొన్ని మినహాయింపులు ఉన్నాయి. ధనికుడు బాలుడైనా, వృద్ధుడైనా, ప్రవాసియైనా, రోగార్తుడైనా కాలదోషం లేదు. 12వ అధ్యాయంలో 'ఉపనిధి' (దాచడానికి ఇచ్చిన వస్తువు), ఆధి (తాకట్టు పెట్టినది), "యాచికతం" (ఎరువు తీసుకున్న వస్తువు), 'అవక్రీతం' (అద్దెకు తీసుకున్నవస్తువు), "నిక్షేపము" (దాచడానికి ఇచ్చిన ధనం), మొదలైనవాటిని గూర్చిన వ్యవహారాలు చెప్పబడినాయి. సాధారణంగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిల్పులు అశుచులు అనగా మోసం చేస్తారు. వాళ్ళదగ్గర నుంచి నిక్షేపాన్ని మామూలుగా రాబట్టుకోవడం కష్టం అంటాడు కౌటిల్యుడు. **"అశుచయో హి కారవః నైషాం కరణపూర్వో నిక్షేపధర్మః".**

13వ అధ్యాయంలో 'దాస' (Slave) వ్యవహారాన్ని గూర్చి చెప్పబడింది. మ్లేచ్ఛులను దాసులుగా చేసినా తప్పు లేదు కాని ఆర్యులైన బ్రాహ్మణ-క్షత్రియ-వైశ్య-శూద్రుల్ని వాళ్ళ కుటుంబాలవాళ్ళు దాసులుగా అమ్మితే వాళ్ళని దండించాలి. **"ఉదరదాసవర్జ మార్యప్రాణమప్రాప్తవ్యవహారం శూద్రం విక్రయాదానం నయతః స్వజనస్య ద్వాదశపణో దణ్డః, వైశ్యం ద్విగుణః, క్షత్రియం త్రిగుణః, బ్రాహ్మణం చతుర్గుణః".** దేశోపద్రవాది పరిస్థితులను పట్టి ఒకప్పుడు వాళ్లుకూడా దాసులు కావచ్చును. దాసులచేత ఏ పనులు చేయించుకోవాలి, ఏవి చేయించకూడదు, వాళ్ళ విడుదల, వాళ్ళ ధనం మొదలైన విషయాలు చర్చించబడ్డాయి. కర్మకారులూ, వాళ్ళ జీతాలూ, వాళ్ళ కర్తవ్యాలూ, యజ్ఞం చేయించే యాజకులకూ, యజమానుడికీ (యజ్ఞం చేసేవాడు) మధ్య కలిగే వ్యవహారాలు మొదలైన విషయాలు 14వ అధ్యాయంలో చెప్పబడ్డాయి.

15వ అధ్యాయానికి పేరు "విక్రీతక్రీతానుశయము". అమ్మిన వస్తువును ఇవ్వని విక్రేత, కొన్న వస్తువును తీసుకొనిన క్రేతా కూడా దండ్యులే. కన్యలో ఉన్న గుప్తదోషాన్ని చెప్పకుండా వివాహం చేసినవానికి 96 పణాలదండం. వరుని దోషాలు చెప్పకుండా వివాహం చేసినవానికి రెట్టింపు దండం. బ్రాహ్మణ క్షత్రియవైశ్యులలో వివాహం అయిన దంటే దానికి మార్పులేదు. శూద్రులు ప్రథమ సంయోగానంతరం కూడా భార్యాభర్తలు విడిపోవచ్చును. మొదటి మూడు వర్ణాలవాళ్లు కూడా సంయోగ సమయంలో లైంగికదోషా లేవైనా బయటపడినప్పుడు వాళ్లు విడిపోవచ్చు. పిల్లలు పుట్టిన తరవాత మాత్రం ఇంక కుదరదు. 16వ అధ్యాయంలో ఇస్తానన్నది ఇవ్వకపోవడం (దత్తస్యానపాకర్మ), పరులసొత్తు విక్రయించడం, స్వస్వామిసంబంధము (సొత్తుమీద అధికారము) మొదలైన విషయాలు చర్చించబడినాయి. పది సంవత్సరాలపాటు ఇతరుల అధీనంలో ఉంచితే ఆ వస్తువు వారిదే అయిపోతుంది. వాస్తువు (ఇల్లు మొదలైనవి) అద్దెకు ఇరవై సంవత్సరాలపాటు ఎవరిక్రింద ఉంటుందో వారి సొత్తు అయిపోతుంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

17వ అధ్యాయంలో బలాత్కారంగా చేసే దోపిడీ, మారణం మొదలైనవాటికి దండం చెప్పబడింది. ఈలాటి కార్యాలకి "సాహసం" అని పేరు. వాక్పారుష్యము (తిట్టడం), దండపారుష్యము (కొట్టడం) మొదలైనవాటికి ఇవ్వవలసిన శిక్షలు 18,19 అధ్యాయాలలో చెప్పబడ్డాయి. ఎవరైనా ఒంటికంటివానిని, కుంటివానిని పట్టుకొని "ఆహా! నీ నేత్రదంతాదులు ఎంత అందంగా ఉన్నాయి" అని అంటూ పరిహసిస్తూ చేసే వాక్పారుష్యానికి 12 పణాలు దండం. **"శోభనాక్షిదన్త ఇతి కాణఖంజాదీనాం స్తుతినిందాయాం ద్వాదశపణో దణ్డః".**

20వ అధ్యాయంలో ద్యూతగృహాలను ఏ విధంగా నడపాలో, పర్య వేక్షించాలో అక్కడ వచ్చే వివాదాలను ఏ విధంగా పరిష్కరించాలో చెప్పబడింది. ఈ అధ్యాయంలో "ప్రకీర్ణకం" (Miscellaneous) అనే పేరుతో మరికొన్ని దండాలు కూడా చెప్పబడ్డాయి. వ్యవహారాలను చూడడంతో పాటు ధర్మస్థులు (ధర్మాధికారులు) వ్యవహారానికి రాజాలని వాళ్లు - దేవ - బ్రాహ్మణ - తపస్వి - స్త్రీ - బాల - వృద్ధ- వ్యాధిగ్రస్త- అనాథాదులు ఎవరైనా కష్టాలలో ఉంటే వాళ్ళ వ్యవహారాలు పరిష్కరించాలి. దేశమూ, కాలమూ మొదలైన ఏవేవో వంకలు పెట్టి వాళ్ళకి కష్టం కలిగించకూడదు. విద్యా-బుద్ధి - పౌరుషాలు కలవారినీ, ఉత్తమ వంశీయుల్నీ, పండితులనీ, మంచి పనులు చేసే వారినీ గౌరవించాలి.

నాల్గవ అధికరణానికి "కంటక శోధనం" అనగా సమాజ విద్రోహులను శిక్షించడం అని పేరు. ముగ్గురు ప్రదేష్టలు (Commissioners), ముగ్గురు అమాత్యులు కంటక శోధనం చెయ్యాలి. మొదటి అధ్యాయంలో ప్రజలను మోసగించి వాళ్ళకి కష్టం కలిగించే సాలీలు, చాకళ్లు, సువర్ణకారులు, లోహకారులు, వైద్యులు, నటనర్తకాదులు మొదలైన వాళ్ళని గూర్చి చెప్పబడింది. చాకళ్లు ఇతరుల వస్త్రాలు ధరించకూడదట. వాళ్లెప్పుడూ ముద్గర చిహ్నం గల వస్త్రాలే ధరించాలట. మరొక వస్త్రం ధరిస్తే దండనార్హులు. వైద్యుడు "ప్రాణాబాధికాన్ని" (Serious case) చేపట్టేటప్పుడు ముందుగా అధికారులకు తెలపాలట. అట్లా చేయకపోయినా, తప్పుడు మందు ఇచ్చినా దండనార్హుడవుతాడు. "వర్తకులు, శిల్పులు, నటనర్తకాదులు, భిక్షుకులు, ప్రచ్ఛన్న విద్యలతో మోసం చేసేవాళ్ళూ- వీళ్ళందరు దొంగలని చెప్పబడని దొంగలు. దేశ పీడకులను అదుపులో ఉంచాలి."

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"ఏవం చోరానచోరాఖ్యాన్ వణిక్కారుకుశీలవాన్,
భిక్షుకాన్ కుహకాంశ్చాన్యాన్ వారయేద్దేశపీడనాత్."

రెండవ అధ్యాయంలో సంస్థాధ్యక్షుడు (వ్యాపార సంస్థల అధికారి) వర్తకులు మంచి వస్తువులను, తగిన ధరలకు అమ్మేటట్లుగాను, ఎక్కువ లాభం తీసుకోకుండాను చూడాలని చెప్పబడింది. మూడవ అధ్యాయంలో దైవం వల్ల వచ్చే ఎనిమిది విధాలైన మహాభయాల నుంచి జనపదాన్ని ఎలా రక్షించాలో చెప్పబడింది. అగ్ని, ఉదకం, వ్యాధి, దుర్భిక్షం, ఎలుకలు, క్రూరమృగాలు, సర్పాలు, రాక్షసులు అనేవి ఎనిమిది మహాభయాలు, వీటి నివారణ కోసం ఇతర ప్రయత్నాలతో పాటు అథర్వవేదోక్త ప్రక్రియలు కూడా చెయ్యాలి.

అనేక వేషాలలో ఉన్న గూఢచారులనూ, సిద్ధపురుషుల మని చెప్పి కొన్ని తమాషాలు చేయ కలిగిన వారినీ పంపించి ప్రజా కంటకులైన అధికారులనూ, దొంగలనూ, వశీకరణ విద్యతో మోసం చేసేవాళ్ళనీ, కూట ముద్రలు (నాణాలు) తయారు చేసే వాళ్ళనీ, రసప్రయోగం చేత ఇతరులను చంపేవాళ్ళనీ, ఎలా పట్టించాలో నాలుగు అయిదు అధ్యాయాలలో చెప్పబడింది. శంకింప తగిన వాళ్ళను గుర్తించడం, దొంగిలించిన సొమ్ము గుర్తించడం, దొంగలను గుర్తించడం మొదలైన విషయాలు ఆరవ అధ్యాయంలో చెప్పబడ్డాయి. ఏడవ అధ్యాయం "ఆశుమృతక పరీక్ష" (Post mortum) పరీక్షించి గుర్తించిన దొంగలకు వివిధ దండనలు 8వ అధ్యాయంలో చెప్పబడ్డాయి. అపరాధాలు చేసిన బ్రాహ్మడికి శారీరకమైన దండనం ఇవ్వకూడదు. వాడు పతితుడని గుర్తుగా ఉండడం కోసం అతని లలాటం మీద ముద్రలు వేసి దేశం నుంచి వెడలగొట్టాలి. దొంగతనానికి కుక్కముద్ర, మనుష్యులను చంపినందుకు మొండెము ముద్ర, గురుభార్యా గమనం చేస్తే భగముద్ర, సురాపానం చేస్తే మద్యధ్వజముద్ర వెయ్యాలి. దేశం నుంచి వెళ్ళ గొట్టని పక్షంలో గనులలో పని చేయించాలి. తొమ్మిదవ అధ్యాయంలో ఆ యా శాఖలకు అధ్యక్షులైన అధికారుల మీదా, వారి క్రింద పనిచేసే చిన్న ఉద్యోగస్థుల మీదా, సమాహర్తలు, ప్రదేష్టలూ కూడా పర్యవేక్షణం చేస్తూ వాళ్ళు అధికారదుర్వినియోగం చేయకుండా ఉండేటట్లు చూడాలని చెప్పబడింది. కొన్ని విధాల దొంగతనాలు చేసిన వాళ్ళని కొన్ని అవయవాలని ఖండించి దండించాలని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

"ఏకాంగవధ నిష్క్రయము" అనే పదవ అధ్యాయంలో చెప్పబడింది. 11,12 అధ్యాయాలలో చంపడము, అంతఃపుర దూషణము, స్త్రీ మానభంగము మొదలైన అపరాధాలకి వధ, అంగచ్ఛేదము మొదలైన దండాలు విధింపబడినవి. అభక్ష్యములూ, అపేయములూ అయిన వస్తువులను బ్రాహ్మణ క్షత్రియాదుల చేత తినిపించడము, ఇతరుల ఇళ్ళల్లో ప్రవేశించడమూ, అర్థరాత్రి వేళ ప్రాకారం ఎక్కి దాటి ఇంటిలోనికి (తన ఇంటి లోనికైనా) ప్రవేశించడం, గోడ గట్టి లేకపోవడం చేతా, బండి చక్రాలు సరిగా లేకపోవుట చేతా, గోడలు సరిగా కప్పకపోవడం చేతా ఎవరి మృత్యువుకైనా కారణం అవడం వంటి అపరాధాలకు, అగమ్యా గమనానికి ఎలాంటి శిక్ష ఇవ్వాలో 13వ అధ్యాయంలో చెప్పబడింది.

ఐదవ అధికరణానికి పేరు "యోగవృత్తము". మొదటి అధ్యాయంలో తనకు అడ్డు తగులుతాయని అనిపించిన తన వాళ్ళను ఇతరులను కూడా కపటోపాయాల చేత ఎట్లా సంహరించాలో చెప్పబడింది. రెండవ అధ్యాయంలో కోశాన్ని నింపే ఉపాయాలు, మూడవ అధ్యాయంలో అయా భృత్యుల కివ్వవలసిన జీతాలు చెప్పబడినవి. రాజసేవకులు రాజు వద్ద ఎలా మసలుకోవాలో, రాజు చిత్తవృత్తిని ఎలా అనుసరించి ఉండాలో 4,5 అధ్యాయాలలో వివరించబడింది. ఆరవ అధ్యాయం : రాజు మరణించినా కూడా ఆ విషయం ఎవరికీ తెలియకుండా గోప్యంగా ఉంచి మంత్రి తగిన రాజకుమారుణ్ణి రాజుగా చేసి సామంతాదులందరూ అనుకూలంగా ఉండేటట్లు చెయ్యాలి. రాజపుత్రులు లేని పక్షంలో గర్భవతియైన రాజభార్యకు కాని, రాజకన్యకు కాని, రాజ్యాధికారం ఇవ్వాలి. లేదా రాజకుమారి యందు సమాన జాతీయుని ద్వారా పుత్రోత్పాదనం చేయించి వానిని రాజు చెయ్యాలి. **"కన్యాయాం సమాన జాతీయా దపత్యముత్పాద్య వాభిషిఞ్చేత్"**.

ఆరవ అధికరణం మండలయోన్యధికరణం. మొదటి అధ్యాయం : రాజ్యానికి స్వామి (రాజు), అమాత్యులు, జనపదము, దుర్గము, కోశము, దండము (సేన), మిత్రులు అని ప్రకృతులు ఏడు. వీటి లక్షణాలు. రెండవ అధ్యాయం పేరు "శమవ్యాయామికం" యోగ క్షేమాలు శమ- వ్యాయామాల మీద ఆధారపడి ఉంటాయి. ఆ యా పనులకై తగిన అధికారులను నియమించడం వ్యాయామం. ఆ ఫలితాలను అనుభవించడానికి తగిన వాతావరణాన్ని సృష్టించడం శమం, ఈ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రెండింటికీ ఆధారం షాడ్గుణ్యం. “నయ” “అపనయాలు” మనిషి చేతిలో ఉంటాయి. “అయ” “అనయాలు” దైవాధీనాలు. లోకయాత్రని ఈ దైవమానుషాలే నడిపిస్తూ ఉంటాయి. కనబడకుండా పనిచేసేది దైవం, దైవం ద్వారా ఇష్టఫలం లభిస్తే అది అయం. అనిష్టం లభిస్తే అనయం. కనబడుతూ పని చేసేది మానుషం. దాని వల్ల యోగక్షేమాల లాభం నయం; వాటి విఘాతం అపనయం. దైవాన్ని గూర్చి మనం చేసేది ఏమీ లేదు కాబట్టి మానుష్యాన్ని గూర్చి జాగర్త పడాలి. ఆత్మ సంపన్నుడూ, ద్రవ్యసంపన్నుడూ, ప్రకృతి సంపన్నుడూ ఐన నీతి మార్గాన్ని అవలంబించే రాజు “విజిగీషువు”. అతని నలుమూలలా సరిహద్దులలో ఉన్న రాజులు అరిప్రకృతి. ఆ రాజుల రాజ్యాలకి అవతల ఉన్నవాళ్లు మిత్రప్రకృతి. ఈ విధంగా తన సరిహద్దులో ఉన్నవాడు అరి; దానికి అవతలవాడు మిత్రుడు; దానికి అవతల ఉన్నవాడు అరిమిత్రుడు. దానికి అవతల ఉన్నవాడు మిత్ర మిత్రుడు. దానికి అవతల ఉన్నవాడు అరిమిత్ర మిత్రుడు. విజయయాత్రకి వెళ్ళ దలచిన రాజుకు ఈ విధంగా ఎదుట ఐదు విధాల రాజులు ఉంటారు. అదే విధంగా వెనక - మొదట పార్ష్ణిగ్రాహుడు, వాని వెనక ఆక్రందుడు, వాని వెనక పార్ష్ణిగ్రాహాసారుడు, వాని వెనక ఆక్రందాసారుడు ఉంటారు. ఈ విధంగా విజిగీషువుతో కలిపి 10 మంది రాజులకి “రాజమండలము” అని పేరు. ఈ విధంగా సహజ శత్రువులు, కృత్రిమ శత్రువులు, సహజమిత్రులు, కృత్రిమ మిత్రులు మొదలయిన విభేదాలు ఎన్నో వర్ణింపబడినవి.

ఏడవ అధికరణం “షాడ్గుణ్యాధికరణం” మొదటి అధ్యాయము : సంధి- విగ్రహ - ఆసన - యాన - సంశ్రయ - ద్వైధీభావాలకి “షాడ్గుణ్యం” అని పేరు. కొన్ని షరతుల మీద ఇద్దరు రాజులు కలవడం సంధి. అపకారం చెయ్యడం విగ్రహం. ఉపేక్షించడం ఆసనం. దండెత్తడం యానం. స్వాత్మార్పణం చేయడం (లొంగిపోవడం) సంశ్రయం. సంధి-విగ్రహాలు రెండింటితోటి పని జరిపించడం ద్వైధీభావం. ఏడు అధ్యాయాల ఈ సప్తమాధికరణంలో రాజు ఈ రాజమండలం లోని రాజులతో ఎప్పుడు ఎలా ప్రవర్తించాలి, ఈ షాడ్గుణ్యాన్ని ఏ విధంగా ఉపయోగించాలి అన్న విషయాలు విస్తృతంగా వివరింపబడ్డాయి. అవసరమైనప్పుడు కపట యుద్ధం కూడా చేయవచ్చునని కౌటిల్యుడు చెప్పి ఉన్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎనిమిదవ అధికరణం "వ్యసనాధికారం" ప్రథమాధ్యాయంలో పైన చెప్పిన ప్రకృతులకు కలిగే వ్యసనాలూ, వాటి ప్రతీకారమూ చెప్పబడ్డాయి. రెండవ అధ్యాయంలో రాజుకూ రాజ్యానికి కలిగే వ్యసనాలు చెప్పబడ్డాయి. "ఆభ్యంతర కోపం" (లోపల ఉన్న తిరుగుబాటు) అనీ "బాహ్య కోపం" అనీ కోపం రెండు విధాలు. అందు అభ్యంతర కోపం చాలా ప్రమాదకరమైనది. ఆనాడు అక్కడక్కడ ద్వైరాజ్యమూ, వైరాజ్యమూ మొదలైన పరిపాలనా పద్ధతులుండేవి. ఇద్దరు రాజులుండడం ద్వైరాజ్యం. రాజే లేక ప్రజాపాలనమైతే వైరాజ్యం. వైరాజ్యం కంటె కొంత వరకు ద్వైరాజ్యమే మంచి దంటాడు కౌటిల్యుడు. మూడవ అధ్యాయంలో పురుషుల వ్యసనాలు చెప్పబడ్డాయి. కోపం వల్ల వాక్పారుష్యము, అర్థ దూషణము (ధనం విషయంలో అన్యాయాచరణము) దండపారుష్యము అనే వ్యసనాలూ, కామం వల్ల వేట, ద్యూతము, స్త్రీలు, పానము అనే వ్యసనాలూ కలుగుతాయి.

నాల్గవ అధ్యాయం : దైవం వల్ల కొన్ని అగ్ని పీడాదులైన ఆపదలు కలుగుతూ ఉంటాయి. చిన్న ఉద్యోగస్థులు పెద్ద అధికారులు - వీళ్ళలో చిన్నవాళ్లు ఆపదలో చిక్కుకున్నా అంతగా ప్రమాదం లేదు. ఎందుచేత నంటే అలాంటి వాళ్లు చాలామంది లభిస్తారు. పెద్దవాళ్ళు పోకుండా చూచుకోవాలి. ఎందుచేతనంటే కొన్ని వేల మందిలో ఒక్కడు మాత్రమే అలాంటివాడు లభిస్తాడు. 'దేశవిహారం' (ప్రజలందరూ ఆనందవిలాసాలతో కాలం గడపడం) రాజవిహారం- వీటిలో 'రాజవిహారం' దేశానికి నష్టం కలిగిస్తుంది. దేశ విహారం వల్ల కొంత వ్యయం జరిగినా దాని వల్ల ప్రజలకి విశ్రాంతి లభించి ఇంకా ఎక్కువ పని చేయ కలుగుతారు. ఇలాంటి విషయాలు ఈ అధ్యాయంలో చాలా చెప్పబడినవి. సైన్యవ్యసనం కలగకుండాను, మిత్రవ్యసనం కలగకుండాను చూచుకొనవలెనని 5వ అధ్యాయంలో చెప్పబడింది. సైన్య- మిత్రవ్యసనం అనగా వాళ్ళకి రాజుమీద ద్వేషం కలగడం.

తొమ్మిదవ అధికరణానికి "అభియాస్యత్కర్మ" అని పేరు. జిగీషువు పరునిపై దండెత్తి వెళ్ళ దలచినపుడు చూసుకోవలసిన విషయాలు ఈ అధికరణంలో చెప్పబడ్డాయి. ఇందులో ఉన్న తొమ్మిది అధ్యాయాలలో ప్రసంగ వశం చేత కొన్ని ప్రధానమైన ఇతర విషయాలు కూడా చెప్పబడ్డాయి. ప్రభావం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(సైన్యబలాదికం) కంటె కూడా మంత్రశక్తి (ఆలోచనాశక్తి) గొప్పది. హిమవత్పర్వతం నుంచి దక్షిణ సముద్రం వరకూ వ్యాపించి, తూర్పు పడమరలకు వెయ్యి యోజనాల పరిమాణం గల దేశం చక్రవర్తి క్షేత్రం. అనగా ఆ భూమండలానికి అధిపతియైనవాడు చక్రవర్తి యని కౌటిల్యుడు మొదటి అధ్యాయంలో చెప్పినాడు. రెండవ అధ్యాయం- మూలబలము, (రాజధాని రక్షణం కొరకు స్థిరంగా ఏర్పరచిన సేన), భృతిక (జీతం ఇచ్చే) బలము, శ్రేణీ బలము (వేరు వేరు పనుల కోసం తయారుచేసిన సేన), అటవీ బలము అనే వివిధ బలాలని సమకూర్చుకొని యుద్ధానికి బయలుదేరాలి. మూడవ అధ్యాయం - తాను అటు వెళ్ళిన తరువాత వెనక నుంచి రాజధానిలో ఏ ఉపద్రవాలూ రాకుండా చూచుకొని, ప్రకృతి కోపానికి ప్రతిక్రియ చేసుకోవాలి. "సూచీముఖా హ్యనర్థాః ఇతి లోకప్రవాదః" అనర్థాలు ప్రారంభంలో ఎప్పుడూ చిన్నవిగానే ఉంటాయి అని లోకోక్తి ఉన్నది కదా అంటాడు చాణక్యుడు. అందుచేత చిన్న విషయాన్ని కూడ ఉపేక్ష చెయ్యకూడదు. నాల్గవ అధ్యాయం : లాభనష్టాలు బాగా ఆలోచించుకొని ఏ మాత్రం లాభం ఉన్నదని తోచినా నిస్సంశయంగా ముందుకు దూకాలి. ఆ సందర్భంలో లాభవిఘ్నాలను వివరించాడు- **"లాభవిఘ్నాః-కామః, కోపః, సాధ్వసం (పిరికితనం). కారుణ్యం, హ్రీః (సిగ్గు), అనార్యభావః (విశ్వాసఘాతుకత్వం), మానః (అహంకారం), సానుక్రోశతా (ఎక్కువజాలి), పరలోకాపేక్షా (పరలోకభయం) దాంభికత్వం, అత్యాశిత్వం (దురాశ), దైన్యం, అసూయా, హస్తగతావమానః (చేతికి చిక్కిన దాని విషయంలో చిన్నచూపు), దౌరాత్మికం (దుష్టస్వభావం), అవిశ్వాసః, భయం, అనికరః (శత్రువును తిరస్కరించకపోవడం), శీతోష్ణవర్షాణామాక్షమ్యం, మంగల తిథి నక్షత్రేష్టిత్వమితి** (మంచి ముహూర్తం కోసం చూస్తూ ఉండడం).

"నక్షత్ర మతిపృచ్ఛన్తం బాలమర్థోఽ తివర్తతే,
అర్థో హ్యర్థస్య నక్షత్రం కిం కరిష్యన్తి తారకాః."

ఎక్కువగా నక్షత్రాలను గూర్చి ఆలోచిస్తూ కూర్చున్నవాని అర్థం (లాభం) చెయ్యిజారిపోతుంది. అర్థం సాధించడానికి కావలసిన నక్షత్రం అర్థమే. తారకలు ఏం చేస్తాయి.

In Public domain, Digitization Muthulakshmi Research Academy

"నాధనాః ప్రాప్నువన్త్యర్థాన్ నరా యత్న శతైరపి,
అర్థైరర్థాః ప్రబధ్యన్తే గజాః ప్రతిగజైరివ."

"ధనం లేనివాళ్లు ఎన్ని ప్రయత్నాలు చేసినా అర్థాన్ని సంపాదించలేరు. ఏనుగును మరొక ఏనుగు సహాయంతో బంధించినట్టు అర్థాన్ని అర్థంతోనే బంధించాలి."

ఐదవ అధ్యాయం : సంధ్యాదులను సరిగా ప్రయోగించక పోతే అనేక ఆపదలు వస్తాయి. అందుచేత వాటి ప్రయోగంలో అప్రమత్తుడుగా ఉండాలి. ఆరు, ఏడు అధ్యాయాలు : రాజద్రోహులవల్లా, శత్రువులవల్లా వచ్చే ఆపదలు వాటి ప్రతిక్రియలు. అర్థానర్థ సంశయాలకి సంబంధించిన ఆపదలు వాటి ప్రతిక్రియలు.

పదవ అధికరణం "సాంగ్రామికాధికరణం" - యుద్ధం కోసం సేనానివేశమూ, పరసేనాస్కందనమూ, సైన్యం వెనక వైద్యులు, సైనికుల ఆనందం కోసమై స్త్రీలు, ఇతర వస్తువులూ తీసికొని వెళ్ళడం, చతురంగబలాల మోహరింపు, యుద్ధరంగంలో రాజు ఉండవలసిన స్థానము, వివిధ వ్యూహాలు - ఈ విషయాలన్నీ ఈ అధికరణంలో వర్ణింపబడ్డాయి. "సంఘవృత్తం" అనే 11 వ అధ్యాయంలో సంఘ రాజ్యాలలో (గణతంత్ర రాజ్యాలలో) భేదాలు కల్పించే ఉపాయాలు చెప్పబడ్డాయి.

"ఆబలీయసాధికరణం" అనే 12వ అధికరణంలో దుర్బలుడు బలవంతుడైన వానికి లొంగిపోవడం విషయంలో అభిప్రాయ భేదాలు చెప్పబడ్డాయి. దుర్బలుడు తాత్కాలికంగా సంధి చేసికొని సమయానికి వేచి ఉండడం మంచిది. సమయానుకూలంగా బలవంతుడైన వాని శత్రువులతో సంధి చేసికొని బలవంతుణ్ణి నశింపచెయ్యాలి. ఈ అధికరణం నాల్గవ అధ్యాయంలో రహస్యంగా శత్రు రాజ్యంలో ప్రవేశించి శస్త్ర-అగ్ని-రస (విషపూరిత రసాయనాలు) ప్రయోగం చేసి ఆ రాజ్యంలో అల్లకల్లోలం పుట్టించే పద్ధతులు చెప్పబడ్డాయి. అదే విధంగా శత్రురాజును శస్త్ర విష ప్రయోగాది కూటోపాయాల చేత, దేవాలయాదులలో ఉన్నప్పుడూ చంపే విధానం ఐదవ అధ్యాయంలో చెప్పబడింది.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

"దుర్గలంభోపాయము" అనే 13 వ అధికరణంలో అనేక రూపాలలో ఉన్న గూఢచారులనూ, జటాధారులై నాలుగు వందల సంవత్సరాల వయస్సు కలవారం అని చెపుతూ, శిష్య మండలి పరివృతులైన "యోగు"లను శత్రు దుర్గంలోనికి ప్రవేశ పెట్టించడం, శ్మశాన వృక్షాదులపైన దాగి పిశాచాదులు అరుస్తున్నట్లుగా అరుస్తూ మాకు ఈ పూజలు కావాలి, ఆ పూజలు కావాలి, లేకపోతే రాజ్యాన్ని కబళించి వేస్తాం - ఈ విధంగా పలికించడం, ఆహారాదుల సరఫరా లేకుండా ఆపివేయడం వంటి ఉపాయాల చేత దుర్గాన్ని ఆక్రమించుకొనే విధానం వర్ణింపబడింది.

"ఔపనిషదికం" అనేది 14వ ప్రకరణం. చాతుర్వర్ణ్యాన్ని రక్షించడానికై రాజు అధార్మికుల విషయంలో ఈ ఔపనిషదిక ప్రక్రియ ప్రయోగించాలంటాడు కౌటిల్యుడు. **"చాతుర్వర్ణ్యరక్షార్థమౌపనిషదికమధర్మిష్ఠేషు ప్రయుఞ్జీత"**. మొదటి మూడు అధ్యాయాలలో చచ్చిన కప్పలు, పాములు, ఎలుకలూ వంటి జంతువులనూ, ఇతర పదార్థాలనూ కలిపి వివిధ రోగాలు కలిగించే ప్రాణ హానికరాలైన విషాలను ఎట్లు తయారుచేయాలో, ఎలా ప్రయోగించాలో విస్తృతంగా వర్ణింపబడింది. కొన్ని ఆభిచారిక ప్రయోగాలు కూడా వివరింపబడినవి. కొన్ని అభిచారిక ప్రయోగాలు కూడా వివరింపబడినవి. వీటితో శత్రువులను సంహరించి స్వజనాన్ని రక్షించుకోవాలి రాజు.

"మన్త్రభైషజ్యసంయుక్తా యోగా మాయాకృతాశ్చ యే,
ఉపహన్యాదమిత్రాం స్తైః స్వజనం చాభిపాలయేత్."

నాల్గవ అధ్యాయంలో వీటికి కొన్ని విరుగుళ్ళు కూడా చెప్పబడ్డాయి.

చివరి అధికరణం "తంత్రయుక్తి". ఇందులో అర్థశాస్త్ర విషయాలు, విషయ ప్రతి పాదన పద్ధతీ సంక్షిప్తంగా ఒక అధ్యాయంలో ప్రతిపాదింపబడినవి. దీని ప్రారంభంలో "అర్థశాస్త్రం" అనే పదానికి నిర్వచనం చెపుతూ **"మనుష్యాణాం వృత్తిరర్థః; మనుష్యవతీ భూమిరిత్యర్థః, తస్యాః పృథివ్యాః లాభపాలనోపాయః శాస్త్రమర్థశాస్త్రమితి"** అని వ్రాసినాడు. "మనుష్యుల జీవన విధానానికి 'అర్థం' అని పేరు. అనగా మనుష్యులతో కూడిన భూమి. ఆ భూమిని సంపాదించి పాలించే ఉపాయాన్ని బోధించే శాస్త్రం అర్థశాస్త్రం.

In Public domain, Digitization Muthulakshmi Research Academy

"ఈ శాస్త్రం ధర్మార్థకామాలని ప్రవర్తింపచేసి రక్షిస్తుంది. అధర్మ - అనర్థ - విద్వేషాలని తొలగిస్తుంది."

"ధర్మ మర్థం చ కామం చ ప్రవర్తయతి పాతి చ,
అధర్మానర్థ విద్వేషానిదం శాస్త్రం నిహన్తి చ."

"ఎవడైతే పట్టుదలతో శాస్త్రాన్నీ, శస్త్రాన్నీ, నందరాజుల చేతుల్లో ఉన్న భూమిని కూడా ఒకేసారి ఉద్ధరించినాడో అతని చేత ఈ శాస్త్రం రచించిపబడింది." "ప్రాచీన ఆచార్యులలో ఎన్నో అభిప్రాయ భేదాలు ఉండడంచేత వాటి నన్నింటినీ పరిశీలించి విష్ణుగుప్తుడే స్వయంగా సూత్రమూ, భాష్యమూ కూడా రచించినాడు." అని అంటూ కౌటిల్యుడు ఈ శాస్త్రాన్ని ముగించినాడు.

"యేన శాస్త్రం చ శస్త్రం చ నన్దరాజగతా చ భూః
అమర్షేణోద్ధృతాన్యాశు తేన శాస్త్రమిదం కృతమ్."

"దృష్ట్వా విప్రతిపత్తిం బహుధా శాస్త్రేషు భాష్యకారాణామ్,
స్వయమేవ విష్ణుగుప్తశ్చకార సూత్రం చ భాష్యం చ."

ఈ విధంగా అత్యద్భుతమైన అర్థశాస్త్రాన్ని రచించిన మహామేధావి కౌటిల్యుడు, రీతి (theory) మాత్రమే కాకుండా ప్రయోగం (Pracitce) కూడా తెలిసిన కార్యదక్షుడు. అందుచేత ఈ అర్థశాస్త్రానికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉన్నది. సేనా సన్నివేశాలూ, యుద్ధ విధానాలూ వంటి కొన్ని అంశాలు తప్ప మిగిలిన అన్ని విషయాలు కూడా ఆనాడు ఎంత ఆచరణ యోగ్యాలుగా ఉండేవో, ఈ నాటికీ ఏ నాటికీ కూడా అవి ఆ విధంగానే ఉంటాయి. అంత మహోన్నతదశలో ఉన్న నంద సామ్రాజ్యాన్ని సమూలంగా నాశనం చేసి మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించి ప్రధానామాత్యుడుగా రాజ్యపాలనా కార్యక్రమాన్ని నిరాఘాటంగా నిర్వహించిన కర్మణ్యుడు వ్రాసిన గ్రంథానికి ఇంతటి త్రైకాలిక ప్రాశస్త్యం ఉన్నదంటే ఆశ్చర్యం లేదు.

కౌటిల్యుడు అరిస్టోటల్‌కి సమకాలికుడు. అరిస్టోటల్ మహా విజేత అయిన అలెగ్జాండర్‌కు గురువు. అయితే కౌటిల్యుడు మౌర్య వంశీయ ప్రథమ చక్రవర్తియైన చంద్రగుప్తునికి గురువు, రాజ్యస్థాపకుడు, మంత్రీ కూడాను. కౌటిల్యుని భావాల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

లోనూ, అరిస్టోటల్ భావాలలోనూ అక్కడక్కడ కొన్ని సామ్యాలు ఉండడం గమనార్హమైనది.

ప్లేటో శిష్యుడైన అరిస్టోటల్ క్రీ.పూ. 335 లో అథెన్సు నగరంలో ఒక విద్యాలయం నెలకొల్పి అక్కడ ఉండగా "రాజనీతి" (Politics) అనే పేరుతో ఐదు వేరు వేరు సమయాలలో పుస్తకాలు వ్రాశాడు. రాజనీతికి వైయక్తిక జీవితం మీద అత్యధికమైన అధికారం ఉన్నదనీ, దీనిమీదనే ఇతర శాస్త్రాలూ, కళలూ మొదలైనవి ఆధారపడి ఉన్నాయనీ ఆయన సిద్ధాంతీకరించాడు. దండనీతియే అన్ని శాస్త్రాలకీ ఆధారం అని కౌటిల్యుడు నొక్కి వక్కాణించాడు. రాజనీతి అనేది ఏదో విధంగా రాజ్యం నడపడానికి కాదు; సమాజంలో ఉత్తమమైన ఆదర్శాలనూ, నైతిక ప్రవృత్తిని నెలకొల్పడమే దాని ప్రధాన లక్ష్యం అని అరిస్టోటల్ అభిప్రాయం. ఇది, ధర్మాన్ని ఆధారంగా చేసుకొని అర్థ-కామాలకు పుష్టి చేకూర్చడం రాజు ప్రధానకర్తవ్యం అనే కౌటిల్యుని అభిప్రాయానికి చాలా సన్నిహితంగా ఉన్నది.

అరిస్టోటల్ అభిప్రాయం ప్రకారం రాజ్యం అత్యుత్తమమైన రాజ్యాంగ విధానం ద్వారా పాలింపబడాలి. అధికారులు కార్యనిర్వహణ దక్షులైనంత మాత్రం చేత ప్రయోజనం లేదు. సద్గుణాలు కలవారుగా కూడా ఉండాలి. రాజ్యపాలకులు సుస్థిరంగా ఉంటేనే దీనిని సాధించడానికి శక్యం అవుతుంది.

కౌటిల్యుడు కూడా తన చుట్టు ప్రక్కల సంఘరాజ్యాలలోని లోపాలను, దౌర్బల్యాలనూ గురించి 'రాజ్యం సుస్థిరంగా ఉండాలంటే ఒక వ్యక్తి సర్వాధికారిగా ఉండాలి; అప్పుడే రాజ్యం యోగ క్షేమాన్వితంగా ఉంటుందని' అంటాడు. ఒక ఘట్టంలో గణతంత్ర రాజ్యాలను గూర్చి వ్రాస్తూ-ఐకమత్యం ఉన్నంత వరకూ ఇవి చాలా బలిష్ఠంగానే ఉంటాయి. కాని ఇవి దుర్బలాలు అవడానికే ఎక్కువ అవకాశాలున్నాయి. ఎందుచేతనంటే - ఇలాంటి రాజ్యాలలో బాధ్యత వహించే వాడు ఒక్కడూ ఉండడు - అని అంటాడు కౌటిల్యుడు. పాలింప తగిన వారి కంటె ఎక్కువగా పాలకులను దృష్టిలో పెట్టుకుని వ్రాయబడిన రాజనీతి గ్రంథం అర్థశాస్త్రం. దీనిని పట్టి - రాజ్యంలో మాత్స్య న్యాయం ప్రబలకుండా రాజ్యాన్నంతటినీ ఒక్క నియమబద్ధ క్రమంలో, సుఖ సంతోషాలతో నిండిన జీవన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పద్ధతిలో నడిపించడమే రాజు యొక్క ప్రధాన లక్షణంగా ఉండాలి అని కౌటిల్యుని అభిప్రాయంగా తెలుస్తుంది.

క్రీ.పూ 600-323 ప్రాంతంలో భారతదేశంలో స్వయంపాలనాధికారం గల ఎన్నో రాజ్య సంఘాలు లేదా సంఘ రాజ్యాలు ఉండేవి. వీటికి ఆనాడు గ్రీసు-ఇటలీ దేశాలలో ఉండే (సంఘు) నగర రాజ్యాలకీ చాలా పోలికలు ఉన్నాయి. ఇవి ఆనాడు భారతదేశంతో ప్రప్రథమంగా ప్రజాప్రభుత్వ స్థాపనం కోసం చేసిన ప్రయత్నానికి చిహ్నాలు.

సింధునదీ తీర ప్రాంతంలో అగ్రశ్రేణులు : ముచికర్ణికులు, అంబిస్తులు, వసతులు మొదలైన గణతంత్ర ప్రభుత్వం నడిపిన సంఘాలు (Tribes) ఉండేవి. పశ్చిమాన కాంభోజులు, కటులు, సౌభూతులు, యౌధేయులు, సిబులు, మాల్వులు, క్షుద్రకులుఅనే మహాశూరులైన జనుల సంఘాలు ఉండేవి. కుకురులు, కురులు, పాంచాలులు అనే గణరాజ్యాలు, అంతకు పూర్వం వృష్ణులు ఉండేవారని కౌటిల్యుడు స్పష్టంగా చెప్పి ఉన్నాడు. అదే విధంగా అతని కాలంలో, నేటి బెంగాలు-బీహారు ప్రాంతాలలో సాక్యులు, కోలూలులు, మల్లులు, భగ్గులు, మోరియులు మొదలైన గణరాజ్యాలు ఉండేవి. ఈ సంఘాల పరిపాలన అతి విస్తృత సంఖ్యాకులైన సభ్యులు గల సభల ద్వారా నడపబడేది. వృజిక సంఘంలో 7707 గురు రాజులు (సభ్యులు), శక సంఘములో 500 మంది సభ్యులు, యౌధేయ సంఘంలో 5000 మంది సభ్యులు, అంబస్త సంఘంలో వయోవృద్ధులూ ఉండేవారు. రాజ్యపాలన అంతా వీళ్ళ చేతులలో ఉండేది. గ్రీసులోని నగర రాజ్యాలలో (City States) ఉన్నట్లుగానే తీర్మానాలు ప్రవేశపెట్టడం, మతదానం, తీర్మానాలు చేయడం మొదలైన విషయాలలో అతిజటిలమైన నియమ నిబంధనలు ఉండేవి. రాజును ఎన్నుకోవడం న్యాయవ్యవస్థ మొదలైన విషయాలలో ఇక్కడ ఉన్న పద్ధతులకీ గ్రీసులో ఉండే పద్ధతులకీ చాలా పోలికలు ఉండేవి. గ్రీసులోని స్పార్టా గణతంత్ర రాజ్యంలో ఇద్దరు రాజులు ఉండేవారు. అట్టి ద్వైరాజ్యం భారతదేశంలో కూడ ఉండేదని కౌటిల్యుడు స్పష్టంగా చెప్పి ఉన్నాడు. ప్రజలకు చాలా స్వాతంత్ర్యం ఉండేది. ఐతే అచిరకాలంలోనే, ఈ సంఘరాజ్యాలు గ్రీసు నగర రాజ్యాలవలె అనేక రకాలైన అంతరంగిక విభేదాలన వలన కలిగిన ద్వేషాలు, పాలకుల స్వార్థపరత్వమూ, అసూయా మొదలయిన వాటి చేత దుర్బలాలైపోయినాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దీనికి తోడు బౌద్ధ - జైన - భాగవత మతాలు ఇంకా విభేదాలకి దారితీసినవి. ఇళ్ళూ సమాజమూ విడిచి పెట్టి ప్రజలు ఏదో అజ్ఞాత ప్రపంచాన్ని అన్వేషించడం కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. దీనితో సంఘాల ఐకమత్యమూ బలమూ దెబ్బతిన్నాయి.

అరిస్టోటల్ వలెనే కౌటిల్యుడు కూడ సంఘరాజ్యాలు చాలా సంఘటితం గానూ బలవత్తరంగానూ ఉంటాయని ప్రశంసించినాడు. **"సంఘాహి సంహతత్వాద ధృష్యాః పరేషామ్"** (XI.I) - ఐతే నిపుణుడైన రాజు ఒక సంఘానికి మరొక సంఘానికి విరోధం కల్పించి ఆ రెండూ దుర్బల మయిపోయేటట్లుగా చెయ్యాలి. ఈ సంఘరాజ్యాలు బలంగా ఉన్న పక్షంలో సామదానాల చేత వాటి సహాయం సంపాదించుకొనడం రాజుకు ఎంతయినా అవసరం అంటాడు కౌటిల్యుడు. ఏమైనా- ఒక వ్యక్తి రాజదండ భయం లేనంత వరకూ తన కర్తవ్యాలను ఏ విధంగా సరిగా నిర్వర్తించడో అదే విధంగా సంఘాలు కూడ తాము ఏ పరిస్థితులలోనైనా ఒక ప్రభువు యొక్క ఆజ్ఞను మన్నించి తీరాలి అనే మాట లేక పోవడం చేత చాలా కాలం పాటు సుసంఘటితంగా ఉండజాలవనీ అందుచేత "చతురంత మహీపాలత్వం" అనే ప్రధానాదర్శం గల ఐకరాజ్యమే (ఒకే రాజు ఉండడం) మంచిదనీ కౌటిల్యుని అభిప్రాయము.

రాజును గూర్చి రాజు యొక్క కర్తవ్యాలను గూర్చి అర్థశాస్త్రాదులలో ఉన్న నియమనిబంధనాలను పట్టి చూస్తే రాజు కూడా నిరంకుశంగా ప్రవర్తింపజాడలనీ అతడు కూడ వేతనం తీసుకొనే ఒక ప్రజాసేవకుని వంటివాడేననీ స్పష్టమవుతుంది. అతని కుటుంబంలోని పరిజనానికి కూడ కౌటిల్యుడు జీతం నిర్ణయించి ఉన్నాడు. యువరాజు- రాజమాత - రాజమహిషి మొదలైన వాళ్ళకి సంవత్సరానికి జీతం 48,000. ఈ విధంగా ఆ యా అధికారులకు నిర్ణయించబడింది (ఐదవ అధికరణం). పేరుకి 'స్వామి' అని అన్నా రాజు యొక్క అధికారులన్నీ అపరాధులను శిక్షించడం వరకే సీమితమై ఉన్నాయి. అడుగడుగునా అమాత్య మతానుసరణము, ప్రజాక్షేమ దృష్టి, ధర్మం అనే అడ్డంకులు విధింపబడి ఉన్నాయి. ఈ విధంగా రాజు ప్రజల శ్రేయస్సును ప్రధాన లక్ష్యముగా ఉంచుకొని త్రయీ ధర్మాన్ని పరిరక్షించాలని కౌటిల్యుని అర్థశాస్త్ర సారాంశము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బౌద్ధ-జైనమతాలు ఆవిర్భవించిన ఒకటి రెండు శతాబ్దుల లోపుగా కౌటిల్యుడు జనించినాడు. ఇంకా అప్పటికి కూడా వైదిక కర్మకలాపాలు జరుగుతూ ఉండేవి. అగ్నిష్టోమము, మద్యమోపసదము, అహర్గణము, బృహస్పతిసవనము, రాజసూయము మొదలైనవి అర్థశాస్త్రంలో పేర్కొనబడినవి. అథర్వప్రోక్తమైన అభిచారయోగాల ప్రయోగం కూడా విస్తృత ప్రచారంలో ఉండేది. దేశోపద్రవాలని తొలగించడం కోసం అగ్ని- యమ - వరుణ - అశ్వినీదేవతా - వైశ్రవణ - జయంతులను పూజించాలని అంటాడు కౌటిల్యుడు. వైజయంతుడు - వైశ్రవణుడు - అపరాజితుడు - దుర్గ - అప్రతిహత - శివుడు - విష్ణువు మొదలైన ఇతర దేవతలను కూడా కోటలో స్థాపించి పూజించాలి. బౌద్ధమతం ఉపదేశించిన అహింసా సిద్ధాంత సన్న్యాసాదుల వల్ల దేశం ఎంత దుర్బలం అయిపోతుందో మొట్టమొదట గ్రహించినవాడు కౌటిల్యుడు. సన్న్యాసం స్వీకరించడం కంటె దేశరక్షణ కోసం గృహస్థుడుగా ఉండడం మంచిదంటాడు. కుటుంబ పోషణకు కావలసిన ఏర్పాట్లు చేయకుండా సన్నాస్యం తీసుకొనే వాళ్ళనీ, స్త్రీలకి సన్న్యాసం ఇప్పించే వాళ్ళనీ దండించాలని శాసించాడు. సన్న్యాసులు గ్రామంలో నివసిస్తే గ్రామస్థులు కూడా అకర్మణ్యులై పోతారనే భయంచేత వాళ్ళకి గ్రామనివాసం నిషేధించినాడు.

సాధారణంగా కౌటిల్యుణ్ణి మాకియవెల్లితో పోలుస్తూండడం అలవాటు. 1494లో ఫ్రాన్సు ఇటలీ మీద దండయాత్ర చేసినది మొదలు ఫ్లారెన్స్ అనేక బాధలకు గురి అయింది. తరువాతి 20 సంవత్సరాలలో ఆ నగరరాజ్యం గణరాజ్యం చేయబడింది. మళ్ళీ ఫ్రాన్స్ దాడి చెయ్యడంతో ఆ ఫ్లారెన్స్ పరిపాలనా విధానాదికం అంతా అస్తవ్యస్తం అయిపోయింది. ఇలాంటి పరిస్థితులను కళ్ళారా చూచిన మాకియవెల్లి మానసిక స్థితి ఎలా ఉంటుందో మనం ఊహించుకోవచ్చును. అతని అభిప్రాయము ప్రకారం ప్రపంచం ఇంతకంటె మంచి దవుతుందనే ఆశలేదు. ఇంతకంటె చెడ్డదీ కాకపోవచ్చు. ఎల్లప్పుడూ ఇది ఇలా ఉండేదే. ఒక మాటు జరిగిన మంచి విషయాలైనా, చెడ్డ విషయాలైనా మాటిమాటికీ జరుగుతూ ఉండవచ్చును. మానవుడెప్పుడూ స్వార్థపరుడే. సామాజిక శ్రేయస్సు అనే దృష్టి లేకుండా స్వలాభం కోసమే ప్రయత్నిస్తూ ఉంటాడు. మానవుడు కృతఘ్నుడు,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వంచకుడు, చపలస్వభావుడు, పిరికిపంద, దురాశపరుడు. అవసరాన్ని పట్టి మాత్రమే మంచితనం చూపిస్తూ ఉంటాడు. అందుచేత చక్రవర్తి మానవుణ్ణి భయపెట్టి పరిపాలించాలి కాని అతనిలో ప్రేమభావాన్ని పుట్టించి పాలించడం అనేది కల్ల. ఇలాంటి నిరాశావాదం (pessimism) ఈతని 'రాజు' ('prince') అనే గ్రంథంలో కనబడుతుంది. సంపూర్ణాధిపత్యం సాధించడం కోసం ఎలాంటి సాధనాన్నైనా అవలంబించవచ్చు ననేది ఈయన సిద్ధాంతము.

జాగర్తగా పరిశీలిస్తే కౌటిల్యుడికీ, ఈతనికీ ఏ విధమైన పోలికలూ లేవనే విషయం స్పష్టం అవుతుంది. కౌటిల్యుడు దండానికి ప్రాధాన్యం ఇచ్చినా అపరాధాన్ని మించిన దండాన్ని నిషేధించాడు. ధర్మానికీ, అర్థానికీ, కామానికీ సమప్రాధాన్యం ఇస్తూ శాంతిని పరిరక్షించడమే రాజు యొక్క ప్రధాన కర్తవ్యం. ఈ శాంతి సాధనం అనే పరమాదర్శం కేవలం భయపెట్టడం వల్ల సాధ్యం అయేది కాదు. ప్రజల మనఃపూర్వకమైన సహకారం వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. వర్ణధర్మం, ఆశ్రమధర్మం ఈ రెండింటినీ జాగర్తగా పరిరక్షిస్తే సమాజానికి శ్రేయస్సు లభిస్తుందని నమ్మిన వ్యక్తి కౌటిల్యుడు.

వర్ణధర్మం సాంఘికాభివృద్ధికి హేతువైతే ఆశ్రమ ధర్మం వైయక్తిక సమున్నతికి సాధనం అని నమ్మిన రోజులు అవి. బహుశా వర్ణధర్మం అనేది జన్మతః సిద్ధము అనేమాట వదిలేస్తే (వేదకాలంలో ఆ విధంగానే ఉండేదని విమర్శకుల అభిప్రాయము). ఇది ఈనాడు కూడా కొంతవరకూ ఉపయోగకరం కావచ్చునేమో. ఇలాంటి ప్రధానమైన భేదం ఉండడం చేత కౌటిల్యుణ్ణి మాకియవెల్లితో పోల్చడం అంత యుక్తం కాదు. తన కాలంలో ఫ్లారెన్సునగర రాజ్యవ్యవస్థ ఛిన్నాభిన్నం అవడం చూచి మాకియవెల్లి ప్రభావితుడయినట్టుగా ఆనాటి కొన్ని సంఘరాజ్య - గణరాజ్యాలలోని పరిస్థితులను చూచి కౌటిల్యుడు ప్రభావితుడై ఏకరాజ రాజ్యస్థాపనాన్ని సమర్థించి ఉండవచ్చు. అంతవరకే వారిద్దరి మధ్యా ఉన్న పోలిక, ఈలాంటి సామ్యవైషమ్యాలను ఇటు కౌటిల్యుడికి, అటు ఇతర దేశ రాజ్యశాస్త్ర నిపుణులకీ మధ్య ఎన్నో చూపవచ్చును.

అయితే ఇక్కడ ఒక ఊహకి అవకాశం లేకపోలేదు. మాకియవెల్లి కౌటిల్యుని అర్థశాస్త్రం చేత ప్రభావితుడై తాను రచించిన "ది ప్రిన్స్" అనే గ్రంథంలో రాజకీయ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కుటిలత్వం విషయంలో కౌటిల్యుని కంటె ఒక అడుగు ముందుకు వెళ్లి ఉంటాడు. పాశ్చాత్యులు ప్రప్రథమంగా భారతదేశంలో పదిహేనవ శతాబ్దంలో అడుగుపెట్టారు. పోర్చుగీసు వాళ్లు 1498 లో కాలీకట్‌కు జలమార్గం ప్రారంభించారు. దాదాపు పదిహేను సంవత్సరాల తరువాల మాకియవెల్లి, 'ది ప్రిన్స్' రచించాడు. ఆనాడు ఇంత స్వల్పకాలంలో అర్థశాస్త్రం మాకియవెల్లి చేతులలోనికి వెడుతుందా అని సందేహం కలగవచ్చు. ఆ విషయం సందిగ్ధమే అయినా అంతకు పూర్వమే అర్థశాస్త్రాదులు అరేబియన్ దేశాల ద్వారా పాశ్చాత్య దేశాలకి వెళ్లడానికి అవకాశం లేకపోలేదు. పెర్శియన్, అరబిక్ భాషానువాదాల ద్వారా ఎనిమిదవ శతాబ్దం ప్రాంతంలోనే పంచతంత్రం పాశ్యాత్య దేశాలకి వెళ్లిన దని పండితులు సప్రమాణంగా నిరూపించారు. అలాంటప్పుడు ఆ యా కాలాలలో ఇతర శాస్త్ర గ్రంథాలు కూడా అక్కడికి చేరి ఉండడం అసంభావ్యం కాదు. రెండు వేల ఐదు వందల సంవత్సరాల పూర్వం నాటి శుల్బసూత్రంలోని జ్యామితికి (భూమి కొలతకు) సంబంధించిన ఒక సూత్రం పైథాగరస్ థీరం అనే పేరుతో ప్రసిద్ధిలోనికి తెచ్చుకొన్నారు పాశ్చాత్యులు. పదకొండు-పన్నెండు శతాబ్దులకు చెందిన లీలావతి గణితంలో ఉన్న గురుత్వాకర్షణ శక్తి సిద్ధాంతం న్యూటన్ పేరుతో చలామణీ అయిపోతూన్నది. గణితశాస్త్రానికి, ఖగోళశాస్త్రానికి, వేదాంతశాస్త్రానికి, అలంకారశాస్త్రానికి, ఇంకా ఎన్నో శాస్త్రాలకీ సంబంధించిన ఎన్నో అతి ప్రాచీనమైన విషయాలు మొన్నమొన్నటి పాశ్చాత్య పండితులు కనుగొన్నట్లుగా చాటుకుంటున్నారు. మన భారతీయ మహామేధాసంపన్నులు కూడా అలాగే ప్రచారం చేస్తున్నారు.

భారతదేశీయులకు ఎప్పుడు చూచినా పారలౌకికచింత మాత్రమే తప్ప ఐహికమైన రాజ్యపాలనాది విషయాలలో ఏ మాత్రం జ్ఞానం లేదు అని ఒక నియమబద్ధమైన పద్ధతిలో పాశ్చాత్య పండితు లందరూ ప్రచారం చేస్తూ ఆనందిస్తూన్న రోజులలో హటాత్తుగా ఈ అర్థశాస్త్రం బైట పడడంతో ఏమి చేయాలో తోచక వాళ్లు అనేకవాదాలు, నిరర్థకాలైన వాదాలు లేవదీశారు. అవన్నీ ఎంత అర్థవిహీనమైనవో జాగర్తగా పరిశీలిస్తే అందరికీ తెలుస్తుంది. చివరికి నిష్పాక్షిక దృష్టి గల కొందరు పాశ్చాత్య పండితులే ఆ వాదాలన్నీ త్రోసి పుచ్చుడం గమనార్హం.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కౌటిల్యునికి పూర్వమే ఎన్నో శతాబ్దాల నుంచి అర్థశాస్త్ర సంప్రదాయం అవిచ్ఛిన్నంగా వస్తూన్న దనే విషయం కౌటిల్యుడు అక్కడక్కడ చేసిన మతభేధ నిర్దేశాలను పట్టి స్పష్టంగా తెలుస్తున్నది. ప్రతి భారతీయుడు గర్వించవలసిన విషయం ఇది.

'అర్థశాస్త్రం' అనగానే దీనిలో కేవలం ఆర్థిక వ్యవహారాలు మాత్రమే చర్చించబడతాయి; అనగా ఇది నేటి ఎకనామిక్స్ వంటిది అనే భ్రాంతి కలుగుతుంది. 'అర్థ' పదానికి కౌటిల్యుడు చెప్పిన అర్థం "మనుష్యుల జీవనవిధానం, మరొక విధానంగా చెప్పాలంటే 'అర్థం' అనగా "మనుష్యులున్న భూమి" ("దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" కదా!) అని పైన చూచి ఉన్నాం. అందుచేత దేశానికి, మానవ సమాజానికి, సంబంధించిన అన్ని విషయాలు కూడా దీనిలో చర్చించబడి ఉన్నాయి. రాజులు, ప్రజలు, మంత్రులు, అమాత్యులు, రాజ్యంలోని ఆయా శాఖలు, వాటి అధిపతులు, పాలనావిధానాలు, సాంఘిక వ్యవస్థలు, అపరాధాలు, దండాలు, వ్యవసాయం, వర్తకం, పన్నులు, గ్రామ నగరాలు, అరణ్యాలు, వృక్షాలు, మృగాలు, రసాయనశాస్త్రం, ఆయుర్వేదం, రాజ్యవిస్తరణ, రాజ్య సంరక్షణ, ఒకటేమిటి రాష్ట్రస్వరూపం పరిపాలనాదులకి సంబంధించిన అన్ని విషయాలూ కూడ చర్చించబడ్డాయి. నిజానికి ఈ విషయాలన్నీ ఒక్క ఈ గ్రంథం పరిధిలోనికి వస్తాయా అని కొందరికి సందేహం కలగవచ్చు. ఆనాటి పద్ధతి అది. యాభై సంవత్సరాలు వెనుకకు తిరిగి చూస్తే ఈనాడు విశ్వవిద్యాలయాలో ఉన్నన్ని శాఖలు ఆనాడు ఉండేవి కావు. పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మొదలైనవి చరిత్ర శాఖాంతర్గతంగా ఉండేవి. సైన్స్‌లలో కేవలం ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ వంటివి మాత్రమే ఉండేవి. ఇప్పుడు కొత్తగా పేర్లు పెట్టి స్వతంత్ర విషయాలుగా బోధించబడే వన్నీ వాటిలోనే అంతర్గతంగా ఉండేవి. ఏవో కొన్ని సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొనడంవల్లా, ఒకప్పుడు రాజ్య విస్తరణాభిలాషవల్లా వేరు వేరు సబ్జెక్టులు ఏర్పరచబడుతున్నాయి. ఈ విషయాలన్నీ ఎలా ఉన్నా అర్థశాస్త్రం మాత్రం ఒక చిన్న ప్రాచీనభారతీయలౌకిక విషయ విశ్వకోశం అని చెప్పడంలో సందేహం లేదు.

విదేశీయ పరిపాలన స్థిరంగా నెలకొల్పబడడానికి పూర్వం భారతదేశంలో ఆ యా రాజ్యాల పాలనా విధానం అర్థశాస్త్రానుసారమే జరిగేదని చెప్పడానికి

In Public domain: Digitization Muthulakshmi Research Academy

ఆధారాలున్నాయి. శివాజీ రాజ్యపాలనా విధానం అర్థశాస్త్రానుసారం జరిగిందని ప్రొఫెసర్ యస్.ఆర్. కులకర్ణి "శివ కాలీన రాజనీతి ఆణి రణనీతి" అనే మరాఠీ భాషలో రచించిన గ్రంథంలో సప్రమాణంగా నిరూపించారు. విదేశీయ పరిపాల నాగమనానంతరం కూడా ఎన్నో పరిపాలనాదులకు సంబంధించిన అంశాలు (అర్థశాస్త్రంలో చెప్పినవి) ఈనాటి వరకు అనువర్తిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ పరిశీలిస్తూంటే భారతీయులకు పరిపాలనా విధానమే తెలియదు అని అంటూ కొందరు విదేశీయులు, అన్యమతస్థులు, తన్మానసపుత్రులైన ఆధునిక పండితం మన్యులు చేసే ప్రచారం ఎంత హాస్యాస్పదమైనదో స్పష్టం అవుతుంది. ఇందుకు ఎవరినీ తప్పు పట్ట పనిలేదు. మూల గ్రంథాలు చదవకపోవడం, చదివినా కొన్ని పూర్వకృత నిర్ణయాలతో చదవడం – ఇవే ఇందుకు మూలకారణం.

ఈ అర్థశాస్త్రానికి మహామహోపాధ్యాయ టి. గణపతిశాస్త్రిగారు 'శ్రీమూలం' అనే చక్కని సంస్కృత వ్యాఖ్య రచించి దానితో తొలిసారిగా 1923 సంవత్సరంలో తిరువనంతపురం నుంచి ఈ గ్రంథం ప్రకటించారు. ఈ వ్యాఖ్య చాల ప్రామాణికమైన వ్యాఖ్య. దీనిని విస్తృతటీకా సహితమైన ఆంగ్లభాషానువాదంతో ప్రొఫెసర్ ఆర్.పి. కాంగ్లే బొంబాయి విశ్వవిద్యాలయం నుండి 1960 సంవత్సరంలో ప్రచురించారు. ప్రొ. కాంగ్లే మ.మ. గణపతి శాస్త్రిగారి వ్యాఖ్యనే కాక చాల మంది పాశ్చాత్యుల అనువాదాలు కూడా పరిశీలించి తమ గ్రంథం వెలువరించారు. ఇది ప్రామాణికమైన గ్రంథం. అర్థశాస్త్రంలోని భాషా, శైలీ కూడా చాల ప్రాచీనమైనవి. వ్యాఖ్యానసహాయం లేకపోతే ఈ గ్రంథం పూర్తిగా అర్థం కాదు.

ఈ గ్రంథంలో ప్రతిపాదించిన అనేక విషయాలలో కొన్నింటిని గ్రహించి విస్తృతాలైన వివేచనాత్మక గ్రంథాలు రచించడానికి అవకాశం ఉంది. సంస్కృతజ్ఞులు, విజ్ఞాన శాస్త్రవేత్తలు కలిసి పరిశీలించవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. మేధావులైన యువకులు ఆ విషయాలను జాగర్తగా పరిశీలించి, వాటిని లోకంలో చాటి మన ప్రాచీన భారతీయ విజ్ఞానౌన్నత్యాన్ని పునరుద్ధరించవలసిన ఉంది. ఇలా ప్రాచీన గ్రంథాలలో (అవి ఇలాంటి గ్రంథాలైనా ధర్మశాస్త్రేతి హాస పురాణాదులైనా కావ్యనాటకాదులైనా తత్త్వశాస్త్రాది గ్రంథాలైనా) ఎక్కడైనా తమకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నచ్చని విషయాలు చూడగా ఇదేదో అస్పృశ్య గ్రంథం అనుకొని ఈసడించుకొనే ప్రవృత్తి ఈనాడు ఎక్కువ కనబడుతున్నది. ఇది చాల శోచనీయమైన స్థితి. విదేశీయులు ప్రయత్నపూర్వకంగా అంటించిన రోజు రోజుకూ పెరుగుతూన్న జాడ్యం. ఏ గ్రంథాన్నైనా పరిశీలించేటప్పుడు విమర్శకుడు ఆకాలంలో ఉన్న పరిస్థితులను ఊహించుకొని వాటి దృష్టితో ఆ గ్రంథాన్ని పరిశీలించాలి గాని తా నున్న దేశకాలాదులను పట్టి పరిశీలించకూడదు. అప్పుడు ఆ గ్రంథంలో నూటికి తొంబై వంతులైనా మంచి విషయాలు, తనకు కూడ ఉపయోగించే విషయాలు కనబడతాయి. పది విషయాలు బాగా లేకపోతే వాటిని పరిత్యజించవచ్చు. బాగున్నవి గ్రహించి వాటిని స్వదేశకాలాదులకు అనువుగా మలుచుకోవాలి. ప్రాచీనులంతా ఒట్టి దద్దమ్మలు; మనమే మహామేధావంతులం అనే పూర్వ నిర్ణయంతో ఏతాదృశ గ్రంథాలు పరిశీలించేవాడు చివరికి ఆత్మదూషణ, ఆత్మవంచన చేసికొన్న వాడవుతాడు. పరిహాసపాత్రుడౌతాడు. గుణదోషపరీక్ష నిష్పాక్షిక దృష్టితో చేయడం చాల అవసరం.

పుల్లెల శ్రీరామచంద్రుడు

శివరాత్రి

(బహుధాన్య నామ సంవత్సరం)

14.2.1999

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ISBN - 978-93-80171-07-4
In Public domain. Digitization Muthulakshmi Research Academy

SANSKRIT ACADEMY
Adarsh Shodh Sansthan Recognized by
Rashtriya Sanskrit Sansthan
Osmania University Campus
Hyderabad - 07